జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా
ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...?
మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....
జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది
అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:
సెల్ : 8886022523, 9000621111,9848725373

సంపుటి 16 సంచిక 78 విశాఖపట్నం | గురువారం 09 నవంబరు 2023 | 8 పేజీలు | వెల : 5.00

# నేడు, రేపు అన్నమయ్య,
# వైఎస్సార్ జిల్లాల్లో జగన్ పర్యటన



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి : నేడు (గురువారం) ఉదయం 10 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి సీఎం జగన్ బయలుదేరి రాయచోటిలో శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ జకియా ఖానం కుమారుడి వివాహ వేడుకలో పాల్గొననున్నారు. ఆ తర్వాత మాజీ ఎంపీపీ కుటుంబ సభ్యుల వివాహ వేడుకలో సీఎం పాల్గొంటారు. అక్కడి నుంచి బయలుదేరి పులివెందుల చేరుకుని శ్రీకృష్ణుడి ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొననున్నారు. ఆ తర్వాత పులివెందుల శిల్పారామాన్ని జగన్ ప్రారంభిస్తారు. అనంతరం శ్రీ స్వామి నారాయణ్ గురుకుల్ స్కూల్కు శంకుస్థాపన కార్యక్రమం, ఆ తర్వాత ఏపీ కార్ల ప్రాంగణంలో అగ్రికల్చర్, హార్టికల్చర్ కళాశాలలు, స్టేట్ ఆఫ్ ఆర్ట్ సెంట్రల్ టెస్టింగ్ లేబరేటరీ, అగ్రికల్చర్, హార్టికల్చర్ ల్యాబ్లు ప్రారంభోత్సవం, ఆదిత్య బిర్లా యూనిట్ విజిట్, ఆ తర్వాత సీవీ సుబ్బారెడ్డి నివాసానికి వెళతారు. అక్కడి నుంచి బయలుదేరి ఇడుపులపాయ చేరుకుని వైఎస్సార్ ఎస్టేట్ గెస్ట్హౌస్లో రాత్రికి బస చేస్తారు.

**10.11.2023 షెడ్యూల్**

శుక్రవారం ఉదయం 8.30 గంటలకు ఇడుపులపాయలో ఆర్ కే వ్యాలీ పోలీస్ స్టేషన్ను సీఎం జగన్ ప్రారంభించనున్నారు. ఆ తర్వాత ఎకో పార్క్ వద్ద వేముల మండలం ప్రజా ప్రతినిధులతో సమావేశమవుతారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి మధ్యాహ్నానికి తాడేపల్లి నివాసానికి సీఎం జగన్ చేరుకుంటారు.

# ఇంకా ఎంతగా దిగజారిపోతారు..?
## బీహార్ సీఎం నీతీశ్కుమార్పై విరుచుకుపడిన ప్రధాని మోదీ
## దుమారం రేపుతున్న జనాభా నియంత్రణ వ్యాఖ్యలు



మధ్యప్రదేశ్ : జనాభా నియంత్రణ విషయంలో మహిళల విద్యకున్న ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ బీహార్ సీఎం నీతీశ్కుమార్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయిన సంగతి విదితమే. ఈ వాదాస్పద వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం విరుచుకుపడ్డారు. ఈ విషయంలో ప్రతిపక్షాల మౌనాన్ని ఆయన ప్రశ్నించారు. మధ్యప్రదేశ్లోని గునా నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన.. నితీష్ వ్యాఖ్యలు దేశానికి అవమానకరమని అన్నారు. ఇంకా ఎంతగా దిగజారిపోతారంటూ నీతీశ్పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి మాటలు వాడటం పట్ల వారికి సిగ్గుగా అనిపించడం లేదా..? ఆ కూటమిలోని ఏ ఒక్కనేత కూడా నీతీశ్ మాటలను ఖండించలేదు. మహిళల గురించి ఈ రకమైన ఆలోచన ఉన్నవారు మీకు ఏదైనా మంచి చేయగలరా..? మన తల్లులు, సోదరీమణుల పట్ల ఇలాంటి దురుద్దేశంతో దేశాన్ని అవమానిస్తున్నారు. మీరు ఇంకా ఎంతగా దిగజారిపోతారు..?' అంటూ నీతీశ్ వ్యాఖ్యలను ఆక్షేపించారు. భారత కూటమికి చెందిన ప్రధాన నాయకుడు బిహార్ అసెంబ్లీలో మహిళలపై అసభ్య పదజాలం ప్రయోగించాడు. భారత కూటమిలోని ఏ నాయకుడు దీనికి వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఇది వారికి ఏమాత్రం అవమానకరంగా కనిపించట్లేదు. మహిళల గురించి ఇలా ఆలోచించే వ్యక్తులు మీకు ఏం మంచి చేయగలరు?మన అమ్మా, అక్కాచెల్లెళ్ల పట్ల ఇలాంటి దుర్మార్గపు వైఖరి ఉన్నవాళ్లు మన దేశాన్ని అవమానిస్తున్నారు'''' అని ప్రధాని మోదీ దుయ్యబట్టారు. ఇంకా ఎంత దిగజారిపోతారని ఇండియా కూటమిని ఉద్దేశించి ప్రశ్నించారు.

# మాజీమంత్రికి మూడు చోట్ల ఓటు హక్కు..!



నెల్లూరు: వైసీపీ ఓట్ల దందా ఒక్కొక్కటి బయటపడుతోంది. వైసీపీ నేతల అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. నెల్లూరు జిల్లాలో జరిగిన ఈ పరిణామాలు రాజకీయ నేతలను కలవరపెడుతున్నాయి. మాజీ మంత్రి , వైసీపీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ కు మూడుచోట్ల ఓటు హక్కు ఉంది. తాజాగా విడుదలైన ముసాయిదా ఓటర్ల జాబితాతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. నెల్లూరు రూరల్ నియోజక వర్గం పరిధిలోని వివిధ పోలింగ్ కేంద్రాల్లో ఆయనకు మూడు చోట్ల ఓటు హక్కు ఉంది.వైసీపీకి మేలు చేకూర్చేందుకు అధికారులు అక్రమాలను చూసీ చూడనట్లు వ్యవహరించారనే ప్రచారం జరుగుతోంది. ఓట్ల జాబితాలో చోటు చేసుకున్న అక్రమాలను వీఆర్వోలు గుర్తించలేదని.. అధికారులు వాటిని సవరించలేదనే విమర్శలు నెలకొన్నాయి. ఏదేమైనా ఓటర్ల ముసాయిదాపై ప్రత్యేక శిబిరాలు ప్రహసనంగా మారాయనిపిస్తోంది. ఓటర్ల ముసాయిదా జాబితాలో ఒక్కొక్కటిగా అనేక రకాల అక్రమాలు వెలుగుచూస్తున్నాయి. తాజాగా ఈ ముసాయిదా జాబితాలో అనిల్ కుమార్ యాదవ్కు మూడు చోట్ల ఓటు హక్కు ఉండడం విశేషం.

# జగన్ కి తెలంగాణ హైకోర్టు నోటీసులు..



అమరావతి: ఏపీ సీఎం జగన్ కు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీచేసింది. జగన్ పై ఉన్న కేసుల వ్యవహారంపై మాజీ ఎంపీ హరిరామ జోగయ్య దాఖలు చేసిన పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్(పిల్)పై విచారణ చేపట్టిన న్యాయస్థానం సీఎం జగన్ సహా సీబీఐ, సీబీఐ కోర్టుకి నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసుల వ్యవహారం ఈరోజు రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఇప్పటికే ఈ కేసుల విషయంలో ఎంపీ రఘురామకృష్ణంరాజు పిటిషన్ పై సుప్రీంకోర్టు స్పందించింది. జగన్ సహా ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. మరోవైపు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందీశ్వరి లేఖ రాసిన సంగతి కూడా తెలిసిందే. హరిరామజోగయ్య పిల్ విషయానికొస్తే.. అయన పిటిషన్ ను పిల్ గా పరిగణించేందుకు రిజిస్ట్రీ పేర్కొన్న అభ్యంతరాలపై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ ఎన్.వి.శ్రావణ్ కుమార్ ధర్మాసనం విచారణ జరిపింది. హరిరామ జోగయ్య దాఖలు చేసిన సవరణలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు.. ప్రజా ప్రయోజన వ్యాజ్యంగా పరిగణించేందుకు అంగీకారం తెలిపింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనతో ఏకీభవించిన హైకోర్టు.. పిల్ కు నెంబర్ కేటాయించాలని రిజిస్ట్రీని ఆదేశించింది.

పిల్ లో ఏముందంటే..? జగన్ కేసుల వ్యవహారంలో సీబీఐ కోర్టులో విచారణ వేగంగా పూర్తయ్యేలా ఆదేశించాలంటూ హరిరామజోగయ్య పిల్ దాఖలు చేశారు. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలలోపు కేసుల సంగతి తేల్చేలా ఆదేశాలివ్వాలని ఆయన పేర్కొన్నారు. ఈ పిల్ పై విచారణ చేపట్టిన హైకోర్టు ప్రతివాదులైన జగన్, సీబీఐ, సీబీఐ కోర్టుకు నోటీసులు జారీ చేసింది.

# సీఎంపై అసభ్య పోస్టులు పెడితే
# ఆస్తులు అటాచ్ చేస్తాం..
### ఏపీ సిఐడి చీఫ్



అమరావతి: ఏపీ సీఎం జగన్ , కుటుంబ సభ్యులపై అసభ్య పోస్టులు పెట్టే వారి ఆస్తులను అటాచ్ చేస్తామని సీఐడీ చీఫ్ సంజయ్ హెచ్చరించారు. సోషల్ మీడియా పోస్టులపై ఆయన మీడియాతో మాట్లాడారు. సోషల్ మీడియా పోస్టులపై నిఘా పెట్టామని చెప్పారు. త్వరలోనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే కొన్ని సోషల్ మీడియా అకౌంట్స్ గుర్తించామని.. నిందితుల ఆస్తులు కూడా అటాచ్ చేసే దిశగా చర్యలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు. ప్రతిపక్ష నేతలపై సోషల్ మీడియాలో వస్తున్న పోస్టులపైనా కూడా చర్యలు ఉంటాయని చెప్పుకొచ్చారు. ఇప్పటికే కొన్నింటిని గుర్తించి తొలగించామన్నారు. న్యాయ వ్యవస్థను కించపరిచేలా పోస్టులు పెట్టిన వారిపై కూడా చర్యలు ఉంటాయని తెలిపారు. సీఎం జగన్, కుటుంబ సభ్యులపై పోస్టులు పెడుతున్న వారిలో టీడీపీ నేత కార్తీక్రెడ్డి, సమరసింహారెడ్డి, చిత్రలహరి, వైసీపీ మొగుడు అకౌంట్స్ గుర్తించామని పేర్కొన్నారు. విదేశాల నుంచి పెట్టే పోస్టుల విషయంలో ఎంబసీతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. 202 సోషల్ మీడియా అకౌంట్స్ను మానిటరింగ్ చేస్తున్నామని వెల్లడించారు. 2 నెలల్లో కొత్తగా 31 కొత్త సోషల్ మీడియా అకౌంట్స్ గుర్తించామని.. అసభ్య పోస్టులను షేర్, లైక్ చేస్తున్న వారిపై 2,972 సైబర్ బుల్లయింగ్ షీట్స్ ఓపెన్ చేసినట్లు సీఐడీ చీఫ్ సంజయ్ వెల్లడించారు.

# ఉక్కు సంకల్పానికి 1000 రోజులు..
### కష్టం మొత్తం కార్మికులదే




విశాఖ : బిగిసిన ఉక్కు పిడికిలి బిగించినట్టే ఉంది. కానీ.. ఆ ఉక్కు సంకల్పం మాత్రం నెరవేరిన దాఖలాలు కనపడటం లేదు. నెరవేరుతుందన్న ఆశలు కూడా కొద్దికొద్దిగా ఆవిరి అవుతున్నాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మొదలైన పోరాటానికి ఇవాళ్టికి సరిగ్గా వెయ్యి రోజులు. విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు అంటూ షురూ అయిన మలి దశ ఉద్యమం.. ఇవాళ్టిదాకా ఉడుకెత్తుతూనే ఉంది. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కోసం మొదలైన పోరాటం వెయ్యిరోజులకు చేరింది. కేంద్ర ప్రభుత్వం.. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేదాకా తగ్గేదే లేదంటోంది ఉమ్మడి పోరాట కమిటీ. ఇవాళ కూడా ఉత్తరాంధ్ర జిల్లాల్లో జనం రోడ్డెక్కారు. విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూతబడ్డాయి. వెయ్యిరోజులైనా స్టీల్ ప్లాంట్ కార్మికులు ఎక్కడా వెనక్కి తగ్గలేదు, అదరలేదు, బెదర లేదు. రాజకీయ పార్టీలు హ్యాండ్ ఇచ్చినా, అడ్వైజర్లను నియమిస్తామంటూ యాజమాన్యం కంటితుడుపు మాటలతో సరిపెట్టినా.. కార్మికులు మాత్రం పోరాటాన్ని ముందుకే నడిపారు. కేంద్రంతో అమీతుమీ తేల్చుకోడానికే సిద్ధపడ్డారు. ఈ వెయ్యిరోజుల ఉద్యమంలో ఎన్నో కీలక మలుపులు చోటు చేసుకున్నాయి. 2021 జనవరి 27, న.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. స్టీల్ ప్లాంట్లో నూరు శాతం వ్యూహాత్మక విక్రయాన్ని ప్రకటించడంతో కలకలం మొదలైంది. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలు CITU, AITUC, INTUC కలిసి విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ VUPPC ఏర్పాటు చేసుకున్నాయి. 2021 నవంబర్లో వాల్యుయేషన్ కోసం రెండు కమిటీల్ని ఏర్పాటు చేసింది కేంద్రప్రభుత్వం. కమిటీ సభ్యులను హెలికాప్టర్లో ప్లాంట్లోకి తీసుకెళ్లారు. కానీ.. ఉద్యోగులు గుమిగూడి ప్రతిఘటించడంతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది.వాల్యుయేషన్ నివేదిక సిద్ధంగా లేదు గనుక.. బిడ్డింగ్కు అవకాశం లేకుండా చేయడంలో విజయం సాధించారు ప్లాంట్ కార్మికులు.

# భారత అమ్ముల పొదిలో మరో అస్త్రం,
### ప్రళయ్ వ్యూహాత్మక బాలిస్టిక్ క్షిపణి పరీక్ష విజయవంతం




ఒడిశా: తీరంలో భారతదేశం మంగళవారం ప్రళయ్ వ్యూహాత్మక బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది.డిఫెన్స్ అండ్ రీసెర్చ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ అభివృద్ధి చేసిన క్షిపణి త్వరలో ప్రవేశానికి సిద్ధంగా ఉంటుంది.భారతదేశం గతంలో కూడా క్షిపణి యొక్క విజయవంతమైన పరీక్షలను నిర్వహించింది, ఆ తర్వాత సైన్యంలోకి దివంగత చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ బిపిన్ రావత్ దీన్ని ప్రవేశపెట్టారు. తాజాగా పరీక్షించిన ప్రళయ్.. ఉపరితలం నుంచి ఉపరితలంపైనున్న లక్ష్యాలను ఛేదించే స్వల్పశ్రేణి బాలిస్టిక్ క్షిపణి. ప్రళయ్.. 350 నుంచి 500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు. 500- 1,000 కిలోల పేలోడ్ను మోసుకెళ్లగలదు. ఘన ఇంధనంతో పనిచేస్తుంది. చైనా, పాకిస్థాన్ వెంబడి సరిహద్దుల్లో మోహరించడం కోసం దీన్ని ప్రత్యేకంగా రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో) రూపొందించింది. ప్రస్తుతం ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా ప్రయోగిస్తున్న 'ఇస్కాండర్' క్షిపణి తరహాలో ఇది ఉంటుంది.

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
SNEHA MACS | SNEHA CLUB
(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

BENEFITS
- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 9.25% | 9.75 % |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55.000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/- *షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604
ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29+3,మూడవ అంతస్తు , దౌలత్ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

## ఎమ్మెల్యే ఏలూరి హ్యాట్రిక్ విజయం సాధించాలని గణపతి హెూమం

**తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అనంతవరంలో ప్రత్యేక పూజలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్న తెలుగు మహిళలు**




పర్చూరు, నవంబర్ 08, ప్రజాపాలన : తెలుగుదేశం పార్టీఅధినేత చంద్రబాబునాయుడు ఆరోగ్యం, క్షేమం కోసం,రాష్ట్ర, దేశ క్షేమాన్ని కోరు కుంటూ .., రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించాలని, యువ శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, హాట్రిక్ విజయం సాధించాలని, అనంత వరం గ్రామంలోని, విఘ్నేశ్వర ఆలయంలో, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గణపతి హెూమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో తెలుగు మహిళలు పాల్గొనటం విశేషం. టిడిపి అధినేత చంద్రబాబుపై వచ్చిన అపనిందలన్నీ తొలగిపోవాలని, ముఖ్యమంత్రి జగన్ పెట్టిన అక్రమకేసుల నుండి, కడిగిన ముత్యంలా చంద్రబాబు తిరిగి వచ్చి, ప్రజా సేవలో నిమగ్నమయ్యేలా ఆశీర్వదించాలని, హెూమం నిర్వ హించారు. పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## వీధుల్లో తిరుగుతున్న 68 పందులు పట్టివేత: వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర రెడ్డి



తిరుపతి ప్రజాపాలన ప్రతినిధి :తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో కమిషనర్ హరిత ఐఏఎస్ ఆదేశాల మేరకు బుధవారం ప్రత్యేక డ్రైవ్ ద్వారా వీధుల్లో తిరుగుతున్న 68 పందులను పట్టి తరలించినట్లు తిరుపతి నగరపాలక సంస్థ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్రా రెడ్డి తెలిపారు. శానిటిషన్ సిబ్బంది, తిరుపతి అర్బన్ పోలీసు వారి సహకారంతో తిరుపతి నగర పాలక సంస్థ పరిధిలోని ఉపాధ్యాయ నగర్, శ్రీనగర్ కాలనీ, నారాయణపురం, ఎస్.జి.ఎస్ ఆర్ట్స్ కాలేజీ రోడ్, శెట్టిపల్లి ప్రాంతాలలో 68 వీధి పందులను ప్రత్యేక క్యాచింగ్ టీమ్ చేత పట్టించి తరలించడం జరిగిందన్నారు. ముఖ్యంగా వర్షా కాలంలో పందుల వలన ఎన్సిఫలైటిస్ అనే జూనోటిక్ వ్యాధి ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. తిరుపతి నగరవాసుల ఆరోగ్య దృష్ట్యా, ప్రజల పిర్యాదుల మేరకు వీధి పందులను పట్టించే స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగిందని నగరపాలక సంస్థ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి తెలిపారు.

## "పల్లెకు పోదాం" కార్యక్రమం



నందిగామ ప్రజాపాలన ప్రతినిధి :పురపాలక సంఘ పట్టణ పరిధిలో ప్రభుత్వం వారు ప్రతిష్టా త్మకంగా చేపడుతున్న "పల్లెకు పోదాం" కార్య క్రమము ది.09.11.2023వ తేదీ నుండి ది.23.11.2023వ తేదీ వరకు ప్రతిరోజూ మధ్యాహ్నం 03.00 గం.ల నుండి సాయంత్రం 04.00 గం.ల వరకు ఆయా వార్డు సచివాలయ కార్యాలయముల నందు నిర్వహించబడును. కావున సదరు ఈ కార్యక్రమము నకు ముఖ్య అతిథులుగా శాసన మండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ ,శాసన సభ్యులు డా.మొండితోక జగన్మోహన్ రావు మరియు చైర్ పర్సన్ శ్రీమతి మండవ వరలక్ష్మి , వైస్ చైర్ పర్సన్స్, కౌన్సిల్ సభ్యులు మరియు కో–ఆప్షన్ మెంబర్ల వారు అందరునూ ఈ కార్యక్రమము నందు పాల్గొనవలసినదిగా కోరడమైనది. కావున సదరు కార్యక్రమమునకు ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా వారు అందరు తప్పక హాజరు కావలిసినదిగా కోరడమైనది.



ఎచ్చెర్ల: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా డాక్టర్ గంగా ప్రియ దర్శిని బాధ్యతలు స్వీకరించారు. ఆమె బుధవారం పలు సచివాలయాలను సందర్శించి, స్వయంగా ప్రజల వ్యాధులకు తెలుసుకొని వైద్యం అందించారు. గ్రామ సచివాలయాలలో మెరుగైన వైద్యం అందుతుందని ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఆమెతోపాటు ఏఎన్ఎం సత్యవతి, తదితరులు ఉన్నారు. ఇప్పటివరకు పనిచేసిన వి.కిశోర్ విశాఖ బదిలీపై వెళ్లారు.

# పొలాల కోసం ట్యాంకర్లతో నీళ్లు

అనంతపురం, నవంబర్ 8, :వర్షాభావ పరిస్థితుల వల్ల కర్నూలు జిల్లాలో మిర్చి రైతులకు కష్టాలే మిగిలాయి. ఎండుతున్న పంటను కాపాడేందుకు రైతులు ట్యాంకర్లతో తడులు అందిస్తున్నారు. నీటి కోసం రైతుల నుంచి ఆర్డర్లు వస్తుండడంతో ట్యాంకర్లకు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. జిల్లాలో మిర్చి 1,49,735 ఎకరాల్లో వేశారు. రైతులు ఇప్పటికే లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో 401 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 140 మిల్లీమీటర్లే నమోదైంది. అంటే, 261 మిల్లీమీటర్ల (65 శాతం) లోటు వర్షపాతం ఉంది. కళ్లముందే మొక్కలు ఎండిపోతుంటే చూస్తుండలేక తమవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎకరాకు నాలుగు క్వింటాళ్ల దిగుబడి రావాలి. పంటను కాపాడుకోకపోతే ఒక్క క్వింటాలు కూడా వచ్చే పరిస్థితి కనిపించలేదని, దీంతో, ట్యాంకర్లతో తడులు అందిస్తున్నామని రైతులు తెలిపారు. ట్యాంకర్ ఒక్కంటికీ సుమారు ఐదు వేల రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. ఎకరా విస్తీర్ణంలో ఒక తడి కోసం ఐదు నుంచి ఆరు ట్యాంకర్ల నీరు అవసరం అవుతోంది. దీంతో, తడుల కోసం ఎకరాకు అదనంగా రూ.25 నుంచి 30 వేల వరకూ ఖర్చు చేయాల్సి వస్తోంది. ఆదోని, ఆలూరు నియోజకవర్గాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. ఇతర పంటలతో పోలిస్తే మిర్చి సాగుకు ఖర్చు అధికంగా అవుతోంది. మంచి ధర ఉందనే ఉద్దేశంతో రైతులు ఈ పంట సాగు పట్ల ఆసక్తి చూపారు. వర్షాభావం వారి ఆశపై నీళ్లు జల్లింది. మొక్కలు వాడిపోతున్నాయి. ఇప్పటికే రైతులు ఎకరాకు రూ.80 వేల నుంచి రూ.లక్ష వరకు ఖర్చు చేశారు. తెగుళ్ల ఉధృతి వల్ల కూడా అదనంగా ఖర్చు అవుతోంది. దీంతో, ఖర్చు అమాంతం పెరిగిపోయింది. వర్షాభావం, తెగుళ్ల వల్ల ఇప్పటికే కొంత నష్టం జరిగినందున దిగుబడిపై ప్రభావం చూపే అవకాశం ఉందని రైతులు తెలిపారు. ప్రస్తుతం క్వింటాలు మిర్చి ధర రూ.35 వేలు ఉందని, పంట మిగతా 2లో చేతికి వచ్చే సమయానికి ఆ ధర ఉంటుందో, ఉండదోనని ఆందోళన వ్యక్తం చెందుతున్నారు. బోర్ల కింద సాగు చేస్తున్న మిర్చి పరిస్థితి కూడా ఆశాజనకంగా లేదు. విద్యుత్ కోతలు, లోవోల్టేజీ సమస్యలు రైతులను వేధిస్తున్నాయి. వ్యవసాయానికి రోజుకు 9 గంటలు విద్యుత్ సరఫరా చేయాలి. విద్యుత్ కోతలు ఎక్కువయ్యాయని, ఒక్కో రోజు గంట, రెండు గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా అవుతోందని రైతులు తెలిపారు. మిర్చిలో బొబ్బర తెగులు, తామర పురుగు ఉధృతి అధికంగా ఉంది. బొబ్బర తెగులు సోకిన మొక్క ఎదుగుదల లోపించడంతోపాటు వేగంగా ఒక మొక్క నుంచి మరో మొక్కకు వ్యాపిస్తోంది. ఈ తెగులు సోకిన మొక్కలను గుర్తిస్తే వెంటనే పీకేసి తగులబెట్టాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.ఎకరా విస్తీర్ణంలో మిరప సాగు చేస్తున్నాను. మామూలుగా రూ.70 వేల నుంచి రూ.90 వేలు ఖర్చు అయ్యేది. ఈ ఏడాది వర్షాభావం వల్ల ట్యాంకర్ల ద్వారా నీటి తడులు ఇవ్వాల్సి వస్తోంది. ఎకరాకు రూ.30 వేలు అదనంగా ఖర్చు. దీనివల్ల ఖర్చు పెరిగింది.

## ఫైబర్ నెట్ కేసులో ఆస్తుల అటాచ్‌మెంట్‌పై సీఐడీ పిటిషన్.. విచారణ వాయిదా

విజయవాడ: ప్రజాపాలన ప్రతినిధి :ఫైబర్ నెట్ కేసులో ఆస్తుల అటాచ్‌మెంట్ కోసం సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ఏసీబీ కోర్టు ఈ నెల 10వ తేదీకి వాయిదా వేసింది. టెరా సాఫ్ట్ కంపెనీ, వేమూరి హరిప్రసాద్‌కు చెందిన ఏడు ఆస్తుల అటాచ్ మెంట్ కి అనుమతి ఇవ్వాలని సీఐడీ ప్రతిపాదన చేసింది. స్థిరాస్తుల అటాచ్ మెంట్ కు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కోర్టులో రెండు రోజుల క్రితం సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది. సీఐడీ పిటిషన్‌పై ఈ నెల 10న విచారణ చేయనున్నట్లు ఏసీబీ కోర్టు పేర్కొంది.

# యూనివర్సిటీ బంద్ విజయవంతం




విశాఖ ప్రజాపాలన ప్రతినిధి : ఉక్కు ప్రయివేట్ పరం కానివ్వం.. కడప ఉక్కు సాధిస్తాం అనీ పీ డీ ఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్, ఐసా రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షబ్బీర్ భాష, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాగప్ప, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు రాఘవేంద్ర అన్నారు.రాయలసీమ విశ్వవిద్యాలయం నందు అన్ని క్లాసులు బంద్ నిర్వహించి అనంతరం ఏడి బిల్లింగ్ ముందు నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కోసం 32 మంది బలిదానాలు చేసి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను బీజేపీ ప్రభుత్వం ప్రయివేట్ పరం చేయడదన్ని నిరసిస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిని నిరాహార దీక్షలు వెయ్యి రోజులకు చేరుకొన్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్ చేయడం జరిగింది. రాష్ట్రంలో లక్షలాదిమందికి ఉపాధినిచ్చే విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేట్ పరం చేయడం ఆపాలినీ, అదేవిధంగా కరువుప్రాంతం అయినా రాయలసీమ లోని కడప జిల్లాలో సేయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమను పూర్తి చేయి నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. రాయలసీమకు కేంద్ర బిందువులాగా వున్నా కడపలో ఉక్కుపరిశ్రమ నిర్మిస్తే వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి లబించడం తోపాటు వలసలు ఆగుతాయనిహా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ పార్టీలు ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి ప్రరిశ్రమలు నిర్మిస్తున్నట్లు శిలా పలకాలు వేసి వాటిని పూర్తి చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నాయని మంది పడ్డారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీమకృష్ణ నాయకులు రమణ, పెద్దయ్య, విరేష్ పాల్గొన్నారు.

# ఫెక్లీ కోసం... సిగ్నల్ తీసేశారు...

కాకినాడ, నవంబర్ 8, :అధికారం పార్టీ నేతలైతే ఏమైనా చేయొచ్చన్న ధీమానో..? లేక తమ అభిమాన నాయకుడి మీద ఎనలేని అభిమానమో..? ఏది ఏమైనా... కాకినాడలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు చేసిన పని మాత్రం విమర్శలకు తావిచ్చింది. సీఎం జగన్ ఫ్లెక్సీకి అడ్డుగా ఉందని ట్రాఫిక్ లైట్‌నే తొలగించేశారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ట్రాఫిక్ లైట్ కంటే తమ నాయకుడికి ఫ్లెక్సీనే ముఖ్యం అనుకుని ఉంటారు. తమను ఎవరు అడుగుతారులే అనుకుని ట్రాఫిక్ లైట్‌ను తొలగించేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఇంకేముందు... ఇది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతల తీరు అంటూ ఏకిపారేస్తున్నాయి ప్రతిపక్షాలు.కాకినాడలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బస్సు యాత్ర సందర్భంగా... ఈ సంఘటన జరిగినట్టు తెలుస్తోంది. బస్సు యాత్రలో భాగంగా నిర్వహించే సభ కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫ్లెక్సీ కట్టారు. అయితే... అక్కడ ట్రాఫిక్ సిగ్నల్ అడ్డంగా ఉండటం వల్ల సీఎం జగన్ ఫ్లెక్సీ సరిగా కనిపించలేదు. దీంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు... ఎంచక్కా ట్రాఫిక్ సిగ్నల్‌ను ఊడదీశారు. సీఎం జగన్ ఫ్లెక్సీ స్పష్టంగా కనిపిచేలా చూసుకున్నారు.కాకినాడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతల నిర్వాకం.. వివాదాస్పదమైంది. ట్రాఫిక్ సిగ్నల్ కంటే... సీఎం జగన్ ఫ్లెక్సీనే ఎక్కువైపోయిందా అంటూ ప్రతిపక్ష పార్టీలు సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పిస్తున్నాయి. ట్రాఫిక్ సిగ్నల్‌ది ఏముంది ఫ్లెక్సీనే ఇంపార్టెంట్ కదా.... అంటూ సెటైర్లు కూడా వేసేస్తున్నారు. దీనికి వైఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, సీఎం జగన్ అభిమానులు గట్టి కౌంటర్ ఇస్తున్నారు. ట్రాఫిక్ సిగ్నల్ తీసిపడేయలేదని... కొంచెం సేపు పక్కన పెట్టి.. తర్వాత మళ్లీ అదే స్థానంలో ఉంచారని సమాధానం ఇస్తున్నారు. ఎవరెన్ని చెప్పినా... వైరల్ అవుతున్న వీడియోలో... ట్రాఫిక్ సిగ్నల్ ఊడదీసి పడేయడమే కనిపిస్తోంది కదా. ఆ వీడియోని వైరల్ చేస్తూ... ఇది వైఆర్ఎస్‌సీపీ నేతల అరాచకం అంటూ ప్రచారం చేసుకుంటున్నాయి టీడీపీ, జనసేన పార్టీలు. అధికారం అండంతో... ఎంతకైనా తెగిస్తారు.. ఏమైనా చేస్తారు అంటూ ఆరోపిస్తున్నాయి.ట్రాఫిక్ సిగ్నల్ తీసిపారేయడమే కాదు... కాకినాడలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బస్సు యాత్ర సందర్భంగా... అక్కడి ప్రజలకు చుక్కలు చూపించారని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. బస్సు యాత్ర కోసం... కాకనాడలో కొన్ని రోడ్లు మూసేశారు. ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. వైఎస్ఆర్‌సీపీ బస్సు యాత్ర సాగే కూడళ్ల దగ్గర బారికేడ్లు ఏర్పాటు చేసి... ఆ మార్గంలోకి వాహనాలు రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కాకినాడ ప్రజలకు తిప్పలు తప్పలేదని అంటున్నారు.

## రజక సోదరులకు జీవనోపాధికై ఇస్త్రీ పెట్టెలు పంపిణీ చేయడంలో పాల్గొన్న కేశినేని చిన్ని, బోండా ఉమా



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి :విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం (సింగ్ నగర్) తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయం నందు 100 మంది రజక సోదరులకు జీవనోపాధికై ఇస్త్రీ పెట్టెలు పంపిణీ చేయడం జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాథ్(చిన్ని) పాల్గొనడం జరిగింది..ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ రజక సోదరుల సంక్షేమానికి టిడిపి ఎప్పుడూ ముందుంటుందని, రజక సోదరులకు భవిష్యత్తులో ప్రత్యేక పథకాలు అమలు చేస్తాము,రజక సోదరులకు తన వంతుగా సహాయకార్యక్రమాలు ఎప్పుడూ కొనసాగిస్తానని తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో నాయకులు నవనీతం సాంబశివరావు. ఎరుబోతు రమణారావు , చెన్నగిరి రామ్మోహన్ రావు , పరుచూరి ప్రసాద్, దాసరి కనకారావు , గార్లపాటి విజయ్ కుమార్, దాసరి ఉదయశ్రీ, పైడి శ్రీను, మాచర్ల గోపి, చెన్నుపాటి ఉషారాణి. మరియు పాల్గొన్నారు..

## చల్లం రాజు సత్రం పై వస్తున్న ఆరోపణలపై సీనియర్ అసిస్టెంట్ అప్పన్న ని వివరాలు తెలుసుకున్న జనసేన పార్టీ మహేష్





ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం జనసేన పార్టీ విజయవాడ నగర్ అధ్యక్షులు వెంకట మహేష్ .రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 45వ డివిజన్ కు సంబంధించి బూత్ కమిటీ నియామకం డివిజన్ సమస్యలు ఓటర్ జాబితా వెరిఫికేషన్ తదితర అంశాలపై డివిజన్ అధ్యక్షులు తో డివిజన్ కార్యాలయంలో చర్చించిన. పోతిన వెంకట మహేష్. ఈ కార్యక్రమంలో మామిడి చిన్న, రమేష్, దుర్గారావు, సింహాద్రి మరియు 37వ డివిజన్ అధ్యక్షులు శిగినం శెట్టి రాము గుప్తా పాల్గొన్నారు...పశ్చిమ నియోజకవర్గం 54వ డివిజన్ కమిటీ ఏర్పాటు మరియు పంజా సెంటర్లో ప్రచారం గురించి చర్చించిన .పోతిన మహేష్. ఈ సమావేశంలో నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ముబీనా సల్మా అమిర్ భాష సోమి గోవింద్. శ్రీను. ప్రశాంత్ మహేష్ తదితరులు పాల్గొన్నారు...... వన్ టౌన్ లో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్యంలో ఉన్నటువంటి చల్లం రాజు సత్రం పై వస్తున్న వరుస ఆరోపణలపై సీనియర్ అసిస్టెంట్ అప్పన్న ని వివరాలు అడిగి తెలుసుకుంటున్న నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్.

## ఐ ట్రీపుల్ సి పనులు వేగవంతం చేయండి - కమిషనర్ హరిత ఐఏఎస్




తిరుపతి ప్రజాపాలన ప్రతినిధి :నగరంఅధునిక పరిజ్ఞానంతో తిరుపతి నగరంలో ఏర్పాటు చేస్తున్న ఐ టీపుల్ సి (ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్) పనులను వేగవంతం చేయాలని తిరుపతి స్మార్ట్ సిటీ సిఈఓ అండ్ ఎం.డి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ అధికారులను, కాంట్రాక్ట్ నిర్వాహకులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిపై నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఇంజినీరింగ్, ఏఈకామ్, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేస్తున్న ఈ సెంటర్ ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అధికారులు, నిర్మాణ నిర్వాహకులు సమన్వయం చేసుకుని పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. పనులు జాప్యం జరుగుతున్న విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్థావిస్తూ కాంట్రాక్ట్ నిర్వహణ స్థంస్థ ఎన్.ఈ.సి నిర్వహకులపై కమిషనర్ అసహనం వ్యక్తం చేస్తూ ఇకపై ఎలాంటి జాప్యం జరగకుండా అనుకున్న మేర పనుల పూర్తికి కృషి చేయాలన్నారు. ఈ కేంద్రం ద్వారా నగరంలో భద్రత మరింత పెరుగుతుందని, నగరంలో ఏ మూల ఏమి జరిగినా క్షణాల్లో తెలిసే విధంగా సెంటర్ పనిచేస్తుందన్నారు. అలాగే వాహనాల రాకపోకల నియంత్రణ, నగరంలో కాలుష్య నియంత్రణ, యూజర్ చార్జీల వసూళ్లు, అపరాధ రుసుము విధింపు వంటి కార్యక్రమాలు ఈ సెంటర్ ద్వారానే సాగుతుందన్నారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, ఏఈకామ్ ప్రతినిధి బాలాజీ, స్మార్ట్ సిటీ ఏఓ రాజశేఖర్, ఎన్.ఈ.సి నిర్వాహకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కుస్తీ... కేంద్రంతో దోస్తీ..

**ప్రజారక్షణ భేరి బహిరంగసభలో సిపిఎం కేంద్రకమిటి సభ్యులు ఎంఎ గపూర్**

**వైసిపికి బెయిలు రద్దవుతుందన్న భయం, సైకో పోవాలంటూ వైసిపిపై విమర్శిస్తూ బిజెపిపై నోరెత్తని టిడిపి**

**నాలుగేళ్లక్రితం పాచిపోయిన లడ్డు ఇప్పుడెలా రుచిస్తుందో జనసేన చెప్పాలి**

**రాష్ట్ర ప్రయోజనాలను బిజెపికి తాకట్టు పెట్టడంలో వైసిపి, టిడిపి, జనసేన ఒక్కటే**



చీరాల, నవంబర్ 08, ప్రజాపాలన : రాష్ట్రంలో అధికారం కోసం, పందెం కోళ్లలా పోట్లాడుకుంటున్న వైసిపి, టిడిపిలు, కేంద్రంలో బిజెపిని ప్రసన్నం చేసుకోవడంలో, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను, కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెట్టడంలో, మోడీ కాళ్లు పట్టుకోవడానికి, పోటీ పడు తున్నాయని, సిపిఎం కేంద్రకమిటి సభ్యులు ఎం.ఎ.గఫూర్ ఆరోపించారు. స్థానిక గడియార స్థంభం సెంటర్లో, జరిగిన సిపిఎం ప్రజారక్షణ భేరి బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తానని, ఊరూరా తిరిగి చెప్పిన జగన్, అధికారంలో కి వచ్చిన తర్వాత, ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. విశాఖ ఉక్కు ప్రవేటీకరణపై ఆచరణలో నోరెత్తడం లేదన్నారు. రైల్వే జోన్, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్యాకేజీ, కడప స్టీల్, పోలవరం నిధులు, రాజధానికి నిధులు, ఏపీ కేంద్రాన్ని అడగడం లేదని అన్నారు. సైకో పోవాలి, సైకిల్ రావాలని చెబుతున్న టిడిపి కూడా, కేంద్రంలో బిజెపి ప్రవేశపెట్టే అన్నిబిల్లులను ఆమోదించడంలో పోటీ పడుతుందన్నారు. ఐదేళ్ల క్రితం చంద్ర బాబు ప్యాకేజీకి ఒప్పుకుంటే, పాచిపోయిన లడ్డుతో పోల్చిన జనసేన నేత పవన్‌కళ్యాణ్‌కు, ఇప్పుడు రుచికరమైన లడ్డు ఏవిధంగా అయ్యిందో చెప్పాలని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు డి.రమాదేవి మాట్లాడుతూ, సంక్షేమ పథకాల తాయిలాలు చూపి, ప్రజల ను జలగల్లా పీల్చుతూ పన్నులు వసూలు చేస్తున్నారని అన్నారు. రూ.20వేల కోట్లు మహిళలకు వ్యక్తిగత సహాయం పేరుతో, బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తూ, రూ.35వేల కోట్లుమద్యం పై ప్రభుత్వం అధికారికంగా వసూళ్లు చేస్తుందని ఆరోపించారు.మద్యం టార్గెట్ ఈ ఏడాది ఇంకా పెంచుకున్నారన్నారు. తాగుడుకు అలవాటైన కుటుంబాలు, ఎలా ఉంటాయో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదని, పేదల కష్టాన్ని మద్యానికి, బాని సలు చేసి, వసూళ్లు చేస్తూ ఇచ్చే పథకాలు, కుటుంబాలకు ఏమి మేలు చేస్తాయో ఆలోచించాలన్నారు. నిత్యావసర ధరలు పెరగడంవల్లనే, పౌష్టికాహారం కాదు కదా, కనీసం పప్పు కూడా కొనే పరిస్థితి లేదని అన్నారు. విద్యుత్ ఛార్జీలు, డీజిల్, పెట్రోలు, గ్యాస్ ధరలు పెరిగాయన్నారు. ముడి చమురు ధరలు 140డాలర్లు ఉన్నప్పుడు, లీటర్ పెట్రోలు రూ.68కి వస్తే, ఇప్పుడు ముడి చమురు ధర 75 డాలర్లకు తగ్గినప్పుడు, ఎందుకు పెట్రోలు ధరలు తగ్గకుండా, పెరుగుతున్నాయని ప్రశ్నించారు. ప్రభుత్వ సంస్థలను, ప్రకృతి వనరులను అదానీ, అంబానీ లకు కట్టబెట్టడమే పనిగా పెట్టుకుని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పనిచేస్తుంటే, రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి, ప్రతిపక్షంలోఉన్న టిడిపి కూడా, బిజెపి విధానాలను బలపరుస్తూ రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేస్తున్నాయన్నారు. అనంతరం తమ పంట పొలాలలో, అక్ర మ ఇసుక తవ్వకాలు నిలుపుద ల చేయాలని కావూరివారిపాలెం రైతులు, పట్టణంలోని రోశయ్యకాలనీలో ఇండ్లు శిథిలావస్థకు చేరడంతో పునర్ నిర్మించాలని, పేరాల హైస్కూల్ గ్రౌండ్‌లో క్రీడా మైదానంలో కట్టడాలను నిలుపుదల చేయాలని, తదితర పలుఅంశాలపై, సిపిఎం నేతలకు, ఆయా ప్రాంతవాసులు అర్జీ లను అందజేశారు. తొలుత చీరాల చేరిన సిపిఎం బస్సు యాత్రకు ఘనస్వాగతం లభించింది. బైక్ ర్యాలీ, ప్రజానాట్య మండలి కళాకారుల గేయాలు, నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. సిపిఎం చీరాల పట్టణ కార్యదర్శి ఎన్.బాబూరావు అధ్యక్షతన జరిగిన ఈసభలో, సిపిఎంరాష్ట్ర నాయకులు కె. ఉమామహేశ్వరరావు, ప్రభాకర రెడ్డి, భాస్కరయ్య, దయా రమాదేవి, ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనీల్ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, మంజుందర్, ఎం.వసంతరావు, పి.కొండయ్య, జి.ప్రతాప్ కుమార్, ఎల్.జయరాజు, నారపరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైద్యు ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్ గోపాలకృష్ణ



ముసునూరు, నవంబర్ 08, ప్రజాపాలన ప్రతినిధి: ముసునూరు గ్రామంలో బ్రైన్ స్ట్రోక్ వ్యాధితో బాధపడుతున్న బాధితునికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించినట్లు మాజీ సర్పంచ్ రేగులు గోపాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో హరిజనవాడలోని మాలపల్లి కి చెందిన చిన్నం దానియేలు గత కొంత కాలంగా బ్రైన్ స్ట్రోక్ వ్యాధితో బాధపడుతున్నాడని, వైద్యం చేయించుకొనుటకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదురుకొంటున్నట్లు కుటుంబ సభ్యుల తెలియజేయడంతో బుధవారం బాధితుని ఇంటికి వెళ్ళి పరామర్శించారు. బాధితునికి వైద్యు ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. కుటుంబసభ్యులకు అండగా ఉంటానని గోపాలకృష్ణ బారోసా ఇచ్చారు.

## ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన జర్నలిస్టు సంఘం నాయకులు



తాడేపల్లి ప్రజాపాలన ప్రతినిధి : ఇళ్ల స్థలాలు కేటాయించిన సందర్భముగా ముఖ్యమంత్రి వైయస్.జగన్‌ను క్యాంపు కార్యాలయంలో కలిసి ధన్యవాదాలు తెలిపిన జర్నలిస్టు సంఘం నాయకులు, సీనియర్ జర్నలిస్టులు. లిహాజరైన ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి, ఐ అండ్ పీఆర్ కమిషనర్ టి విజయ్ కుమార్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు. ముఖ్యమంత్రిని కలిసిన ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ జాతీయ మీడియాసలహాదారు దేవులపల్లి అమర్, ఏపీయూడబ్ల్యూజెఎఫ్ యూనియన్ నేతలు జి ఆంజనేయలు, ఎస్.వెంకటరావు, ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి వి ఆర్ కృష్ణంరాజు, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధి విజయ్ భాస్కర్, స్వర్ణాంధ్ర పత్రిక ఎడిటర్ కె బి జి తిలక్, టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రతినిధి దారా గోపి, ది హిందూ ప్రతినిధి అప్పాజీ రెడ్డిమ్, దక్కన్ క్రానికల్ ప్రతినిధి ఎండీ ఇలియాస్, ఎన్‌టీవీ ప్రతినిధి రెహానా, టీవీ 9 ప్రతినిధి ఎస్ హసీనా, సాక్షి టీవీ మేనేజింగ్ ఎడిటర్ నేమాని భాస్కర్, సాక్షి దినపత్రిక రెసిడెంట్ ఎడిటర్ ఎం రమణమూర్తి పలువురు సీనియర్ జర్నలిస్టులు.

# నాలుగు శాఖల సమన్వయంతో కులగణన

విజయవాడ, నవంబర్ 8, :కులగణన వంటి కీలక అంశాలను హడావిడిగానో, మొక్కుబడిగా చేయడం వల్ల నష్టం ఎక్కువగా ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తవవుతోంది. కులగణనకు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల సహకారం తీసుకోవాలని ఇప్పటికే నిర్ణయించారు. మొత్తం ప్రక్రియను ప్రణాళికా శాఖ పర్యవేక్షిస్తురది. ఈ గణనలో భాగంగా ఏ కులంలో ఎరతమంది ఉన్నారు, ఆ కులాల్లోని ఉప కులాలు, వారి సామాజిక, ఆర్థిక పరిస్థితి వంటి అరశాలను సేకరిరచాల్సి ఉరటురది. ఇది ఒకరకంగా సమగ్ర సర్వేగానే అధికారులు అభివర్ణిస్తున్నారు. ఇప్పటికే కులగణనను పూర్తిచేసిన బీహార్‌కు వెళ్లి అధ్యయనం చేసి రావాలని నిర్ణయించినట్లు సమాచారం. అయితే, అధ్యయనం చేయడం, నివేదిక రూపొందించడం, దానిపై చర్చ చేయడం, రాష్ట్రానికి అన్వయించడం ఈ పనులన్నీ చేయాలంటే ఎక్కువ సమయం పడుతుంది. కులగణన చేయించిన పార్టీగా క్రెడిట్ పొందడంతో పాటు, ఎన్నికల వ్యూహాల రూపకల్పనకు కూడా ఆ సమాచారాన్ని ఉపయోగించుకోవాలని ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడానికి ముందే కులగణను పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. దీనిలో భాగంగానే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో సంక్షేమశాఖలతో పాటు, ప్రణాళిక శాఖకు చెందిన ఉన్నతాధికారులతో ఇప్పటికే మూడు, నాలుగు సమావేశాలు జరిగినట్లు తెలిసింది. ఈ సమావేశాల్లోనే బీహార్‌కు వెళ్లాల్సిన అవసరం లేదని నిర్ణయించడంతో పాటు, వార్డు గ్రామ సచివాలయాలకు కీలక బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ప్రభుత్వాలు చేసే సర్వేలకు చట్టబద్ధత అనేది చాలా ముఖ్యం. గతంలో ఈ తరహా సర్వేలను ఉపాధ్యాయుల చేసే వారు. వారు ప్రభుత్వ ఉద్యోగులు కనుక ఎటువంటి సమస్య ఉండేది కాదు. ఇప్పుడు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా కులగణన చేయించాలని భావిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 1,34,694 మంది గ్రామ, వార్డు సచివాలయ కార్యదర్శులు ఉన్నప్పటికీ వారిపై ఇప్పటికే విపరీతమైన పనిభారం ఉంది. గతంలో సాధికారిత సర్వే, స్మార్ట్ పల్స్ సర్వే, సమగ్ర కుటుంబ సర్వే వంటివి సచివాలయాల ద్వారా జరిగినప్పటికే వాస్తవంలో ఆ సమాచారాన్ని సేకంచింది వాలంటీర్లే ఇప్పటికే ఉన్న పనులుకు తోడు ఈ తరహా సర్వేలు వారికి అదనపు భారమే! గతంలో నిర్వహించిన సర్వేల్లో కులం, మతం, ఆర్థిక పరిస్థితి, వారి వృత్తులు, ప్రభుత్వం నురచి అరదుకురటున్న పథకాల వివరాలు వంటివి ఉన్నప్పటికీ అవి ప్రస్తుతం పనికిరావని అంటున్నారు. కులగణనకు చట్టబద్ధత కల్పించకపోతే బిసిలను మోసం చేయడానికి ఎన్నికల జిమ్మిక్కుగా భావించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కులగణనను ఆర్థిక సామాజిక సర్వే రూపంలో వాలంటీర్ల చేత డేటా సేకరించబోతున్నట్లుగా చెప్పడాన్ని బట్టి చూస్తుంటే కుల అసమానతలు తగ్గించే చర్యగా కాకుండా తక్షణ ఎన్నికల రాజకీయ ప్రయోజనాల కోసం బిసిలను మభ్యపెట్టడానికి చేస్తున్నట్లుగా కనిపిస్తోందని విమర్శించారు. 'జాతీయస్థాయిలో జనగణనతో పాటు కులగణన చేస్తేనే అది సమగ్రంగాను, వివాదాలకు అతీతంగానూ ఉంటుంది. వెంటనే కేంద్ర ప్రభుత్వం జనగణన, కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం' అని పేర్కొన్నారు. కులగణనకు బిజెపి వ్యతిరేకంగా ఉందన్న వాస్తవాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. భూపంపిణీ చేపట్టబోతున్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటనను సిపిఎం రాష్ట్ర కమిటీ ఈ ప్రకటనలో ప్రస్తావించింది. దీనికెలాంటి సన్నాహాలూ చేయలేదని, కేవలం పేదల కంటి తుడుపుకోసం ఈ ప్రకటన చేసిందని పేర్కొన్నారు. పరిశ్రమల పేరుతో రైతుల నుండి బలవంతంగా తీసుకున్న ఖాళీ భూములను, అన్యాక్రాంతమైన భూములను సంబంధిత రైతులకు తిరిగి స్వాధీనం చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. సమగ్ర భూపంపిణీ కోసం పేదల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ, అటవీ భూములన్నిటికీ తక్షణం పట్టాలు ఇవ్వాలని, అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను తిరిగి పేదలకు స్వాధీనం చేయాలని కోరింది. కరువు తీవ్రంగా ఉన్నప్పటికీ క్యాబినెట్ సమావేశంలో కనీసం చర్చ కూడా రాకపోవడం అన్యాయమని ఆయన తెలిపారు. రైతుల, కూలీల సమస్యలు గ్రామీణ పేదల దుస్థితి అర్థం చేసుకోలేని ప్రభుత్వ చర్యను ఖండించారు. పంట నష్టపరిహారానికి , రెండోపంట వేసుకునేందుకు , అప్పులపై వడ్డీ మాఫీకి తక్షణం కనీసం పదివేలకోట్లు కేటాయించి సహాయక చర్యలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. తక్షణం కేంద్ర ప్రభుత్వం బందాలను పంపి ప్రకృతి సహాయ నిధి నుండి నిధులివ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సహాయ చర్యలు చేపట్టి గ్రామీణ ప్రజలను ఆదుకోవాలని కోరారు.

## ప్రకృతి వ్యవసాయం లాభదాయకం: వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి



చీరాల, నవంబర్ 08, ప్రజాపాలన : ప్రకృతి వ్యవసాయం లాభదాయకమని, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధ్య పడుతుందని, రైతుల సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణా రెడ్డి స్పష్టం చేశారు. చీరాల మండలం, గవిని వారి పాలెం పంచాయితీలోని, పుల్లాయిపాలెం గ్రామంలో, ప్రకృతి వ్యవసాయ అధికారులు, సచివాలయ అధికారులతో కలిసి, మిరప తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ,ప్రకృతివ్యవసాయం ద్వారా సాగు చేయటంవలన, ఖర్చు తగ్గుతుందని రైతుల కు వివరించారు. ముందుగా పంటలో పసుపుపచ్చ రంగు జిగురు అట్టలను, అమర్చుకోవాలని తెలియజేశారు. అలా చేయటం వల్ల పురుగు గుడ్లు పెట్టు కీటకాలు, దోమలు,అట్టలకు అంటుకొని చనిపోతాయని వివరించారు. తరువాత జీవామృతం,కొన్ని కషాయాలు వాడటం వలన, తెగుళ్ళ తగ్గి, పంట బాగా పెరిగి, దిగుబడి బాగా వస్తుందని తెలియజేశారు. రైతులకు గ్రామంలోనే అందుబాటులో ఉండి, అన్ని తామే ఏర్పా టు చేస్తామన్నారు. కార్యక్రమంలో చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, ప్రకృతి వ్యవసాయ ఐ.సి.ఆర్.పి లు కవిత, నిర్మల, శిరీష, స్వరూప, పద్మజ, రైతులు పాల్గొన్నారు.

# ప్రాణం పోసిన అకాల వర్షాలు

కర్నూలు, నవంబర్ 8, :కర్నూలు జిల్లాలో గత రెండు రోజులు పాటు కురిసిన వర్షాలు చిన్న పంటలకు ప్రాణం పోశాయి. పూర్తిగా ఎండిపోతున్న దశలో కొన్నిచోట్ల సాధారణ, మరికొన్నిచోట్ల కురిసిన భారీ వర్షం ప్రాణం పోసినట్లుంది. పప్పు శనగ, ధనియాలు, కంది లాంటి చిన్న పంటలను కురిసిన చిన్నపాటి వర్షం ఆదుకున్నట్లయినది. ఎవరూ ఊహించని విధంగా కేవలం కొన్ని ప్రాంతాల్లో మాత్రమే ఈ వర్షం కురిసింది. మరికొన్ని చోట్ల రికార్డు స్థాయిలో కుంభ వర్షం కురిసింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో తీవ్ర వర్షభావ పరిస్థితులు అనేక సమస్యలకు కారణమవుతున్నాయి. తాగడానికి నీళ్లు కూడా లేనంత కష్టంగా మారింది. భూగర్భ జలాలు ఇంకిపోవడంతో తాగునీటి బోర్లు , డ్రింకింగ్ వాటర్ స్కీములు ఎండిపోతున్న పరిస్థితి ఉంది. ఇలాంటి పరిస్థితులలో శనివారం రాత్రి, ఆదివారం ఉమ్మడి కర్నూలు జిల్లాలో కేవలం కొన్ని ప్రాంతాల్లో మాత్రమే వర్షం కురిసి అందరిని ఆశ్చర్యపరిచిందికర్నూలు నగరంతో పాటు నగరం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్నట్టుండి కుండపోత వర్షం వచ్చింది. దాదాపు గంటన్నర పాటు ఏకధాటిగా 120 మిల్లీమిటర్ల వర్షపాతం కురిసింది అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. కల్లూరు అర్బన్ లో 120 మిల్లీమిటర్లు, కర్నూలు నగరంలో 98 మిల్లీమిటర్లు, కర్నూల్ రూరల్ 58 మిల్లీమిటర్లు, క్రిష్ణగిరి 25 మిల్లీమీటర్లు, తుగ్గలి 17 మిల్లీమీటర్లు, చిప్పగిరి 13 మిల్లీమీటర్లు, మద్దికేర 11మిల్లీమీటర్లు, ఓర్వకల్ మండలంలో ఆరు మిల్లీమిటర్ల వర్షపాతం నమోదయింది. మొత్తానికి కర్నూలు జిల్లాలో సగటున 13.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందిహాలహరివి, హ్వాలగొంద మండలాల్లో ఆదివారం వర్షం కురిసింది. మిగిలిన ప్రాంతాల్లో చినుకు లేకపోవడం ఆశ్చర్యం కలిగించింది. కేవలం కొన్ని ప్రాంతాలకు మాత్రమే ఈ వర్షం పరిమితం కావడం పట్ల మిగిలిన ప్రాంతం వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నట్లుండి కురిసిన వర్షం శనగ, ధనియాలు, జొన్న, కంది వంటి పంటలకు ఊపిరి పోసింది. గ్రామీణ ప్రాంతాల్లో పడాల్సిన భారీ వర్షం కేవలం కర్నూలు అర్బన్ కి



పరిమితం కావడంతో వ్యవసాయానికి పనికి రాలేదని రైతులు పెదవి విరుస్తున్నారు.


మరో రెండు మూడు రోజులు వర్షాలు కురవచ్చని వాతావరణ శాఖ చెబుతూ ఉండటంతో జిల్లా వాసుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. కనీసం ఈ నెలలోనైనా వర్షాలు కురవాలని తాగునీటికీ పంటలకు ఇబ్బంది రాకుండా చూడాలని కోరుకుంటున్నారు

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 09, నవంబరు 2023

# గతి తప్పిన విద్యా ప్రైవేటీకరణ

భారతీయ సమాజంలో పిల్లలను చదివించుకోవాలని ఆకాంక్ష పెరగడం ఒక సానుకూల అంశం. తమ పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. ఈ ఆకాంక్షలకు అనుగుణంగా పాఠశాలలను స్థాపించి నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వం విఫలం కావడం... విద్యార్థులు ప్రైవేటు స్కూళ్ల బాట పట్టడానికి ప్రధాన కారణం. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి ఏడింటిలో ఒకదానిలో ఐదు తరగతుల వరకు ఒకే ఒక ఉపాధ్యాయుడు బోధిస్తున్నారు. కానీ ప్రైవేటు పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉంటున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు బోధనేతర పనులు ఉండకూడదు అని అనేక నివేదికలు సూచించినా మన ప్రభుత్వాలు ఉపాధ్యాయులపై బోధనేతర పనులు రుద్దుతున్నాయి. దీంతో వారి బోధనా సమయం హరించుకుపోతోంది. ఇది ప్రభుత్వ పాఠశాలలో విద్యానాణ్యతను తీవ్రంగా దెబ్బతీస్తోంది. అందువల్ల ప్రభుత్వ పాఠశాలలు సామాన్య ప్రజల నమ్మకాన్ని కోల్పోయాయి. సగం మంది పిల్లలు చదువుతున్న ప్రైవేటు విద్యాసంస్థల నిర్వహణ, బోధనా విధానాలపై పర్యవేక్షణ లేకుండా భవిష్యత్తు భారతాన్ని నిర్మించలేం. ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలు ఆశించిన మేర లేవనేది అసర్ నివేదిక, యునెస్కో జెమ్ రిపోర్టుల ద్వారా స్పష్టం అవుతోంది. ప్రైవేటు విద్యాసంస్థల లాభాల పోటీలో భాగంగా పాఠశాలల పనివేళలను పెంచటం, పాఠశాల స్థాయిలోనే జేఈఈ, నీట్, ఐఏఎస్ వంటి పోటీ పరీక్షలకు సంసిద్ధుల్ని చేయడం పేరుతో విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి పెంచుతున్నాయి. విద్యా స్వభావాన్ని మాత్రమే కాకుండా కీలకమైన సామాజిక, సాంస్కృతిక సంబంధాలను కూడా రూపాంతరం చెందిస్తున్నాయి. ఫీజులు కట్టే సామర్థ్యం ఆధారంగా వారు అందుకునే విద్యానాణ్యత ఉండడం విద్యా హక్కును నిరాకరించడమే అవుతుంది.దేశంలో సంఘటిత రంగంలో పనిచేస్తున్నవారు ఆరు శాతం మాత్రమే ప్రస్తుతం ప్రతి సంవత్సరం 24 మిలియన్ల మంది ఉద్యోగాల కోసం సిద్ధం అవుతున్నారు. కానీ వారిలో అర మిలియన్ మంది మాత్రమే సంఘటిత రంగంలో ఉద్యోగం పొందగలుగుతున్నారు. ఈ సంఘటిత రంగంలో ఉద్యోగం కోసం తల్లిదండ్రులు నాణ్యమైన విద్య అందుతుందనే ఉద్దేశంతో కార్పొరేట్ విద్యాసంస్థలలో లక్షల రూపాయల ఫీజులను చెల్లించి వారి పిల్లలను చేరు స్తున్నారు. కానీ ఈ విద్యాసంస్థలు విద్యార్థులను మానవ మేధస్సుగా కాకుండా ర్యాంకుల యంత్రాలుగా భావించడంతో విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. విద్యార్థులకు ఆటలాడుకునే సమయం, కనీస విరామ సమయం కూడా ఉండడం లేదు. దీంతో కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. ప్రైవేట్ రంగంలో విద్యాసంస్థలను నియంత్రించడానికి ప్రతి రాష్ట్రంలో వేరువేరు నిబంధనలు ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేట్ విద్యాసంస్థల నియంత్రణ కోసం 1993లో జీవో నెంబర్ ఒకటిని తీసుకొచ్చారు. దాని ప్రకారం పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి 1:20బీ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో 1:40కి మించకుండా ఉండాలి. కానీ అధిక శాతం ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యలో 1:30, ఇతర సెక్షన్లలో 1:60 అని నివేదికలు తెలియజేస్తున్నాయి. ప్రైవేటు పాఠశాలల మొత్తం ఆదాయంలో 5% మాత్రమే లాభంగాను, 50% ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలు కోసం, పీఎఫ్%--%గ్రూప్ ఇన్సూరెన్స్ కోసం 15% ఆదాయాన్ని, పాఠశాల నిర్వహణ, అభివృద్ధి కోసం 30% ఆదాయాన్ని వెచ్చించాలి అని ఈ జీవోలో నిబంధనలు ఉన్నాయి. కానీ అధిక శాతం కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలు వీటిని పాటించకుండా, ఉపాధ్యాయులకు కనీస జీతాలను కూడా ఇవ్వకుండా శ్రమదోపిడీ చేస్తున్నాయి. వారికి కనీస జీవిత భద్రతను కల్పించే పీఎఫ్, గ్రూప్ ఇన్సూరెన్స్ లాంటివి కూడా దాదాపుగా ఏ ప్రైవేటు పాఠశాల కల్పించడం లేదు. నియంత్రించాల్సిన అధికారులు రాజకీయ పలుకుబడికి, కార్పొరేటు ప్రైవేటు యాజమాన్యాల ఒత్తిడికి తలొగ్గి పట్టించుకోవడంలేదు. చాలా ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు కనీసం ఆటస్థలం వంటి ప్రాథమిక సౌకర్యాలు కూడా లేకుండానే అనుమతులు ఇచ్చేస్తున్నారు. ఈ పాఠశాలలు ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల బాల్యాన్ని ఛిద్రం చేస్తున్నాయి. విద్యను కార్పొరేట్ల చేతుల్లో పెట్టడం దేశభక్తి అవుతుందా? విద్యార్థులకు అసమాన అవకాశాలను కల్పించే ఈ విద్యావ్యవస్థను మార్చి కొఠారి కమిషన్ సూచించిన విధంగా కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలి. కత్తుల దూసే విద్యా వ్యాపారంలో బలవుతున్న బాలల జీవితానికి రక్షణ కల్పించాలి. విద్యార్థులకు విరామ సమయం, ఆటలాడుకునే హక్కు, తగిన సౌకర్యాలు విద్యా సంస్థలు కల్పించాలి. విద్యావేత్తలు సూచించిన విధంగా ఏ తరగతి సిలబస్‌ని ఆ తరగతిలో మాత్రమే బోధించేలా చర్యలు తీసుకోవాలి. భావిభారత పౌరులకు నాణ్యమైన జీవనానికి గ్యారెంటీ ఇస్తూ ఉద్యోగ హక్కును కల్పించే పేరుతో జరుగుతున్న వ్యాపారాన్ని అరికట్టాలి. అప్పుడు మాత్రమే అత్యంత ఆనందదాయకమైన దేశాల సరసన మన దేశం చేరుతుంది.

# అమెరికా - చైనా వైరుధ్యం




ఇప్పుడు అమెరికా తన ఆర్థిక వ్యవస్థను చైనా, తదితర దేశాల నుండి వచ్చిపడే దిగుమతుల నుండి రక్షించుకోవాలని చూస్తోంది. ఇప్పటిదాకా, ఈ దిగుమతుల వెనక ప్రధాన పాత్ర అమెరికన్ పెట్టుబడిదే. ఐనప్పటికీ, అవి అదే మాదిరిగా కొనసాగితే అమెరికాలోని పరిశ్రమలు మూతబడక తప్పదు. మొదట్లో చైనాలో చేపట్టిన "ఆర్థిక సంస్కరణలను" చాలా గొప్పగా శ్లాఘించిన అమెరికా ఇప్పుడు చైనా ''తోక కత్తిరించాలని'' మాట్లాడుతోంది. ఈ మార్పు వెనుక నయా ఉదారవాద వ్యవస్థ కూరుకుపోయిన సంక్షోభం పాత్ర ఉంది. అందులోంచి బైటపడడానికి మళ్ళీ సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవాలి. అదొక్కటే దాని ముందున్న దారి. కాని, చైనా, ఆ దేశం ప్రేరణతో మరికొన్ని దేశాలు ఆ ఆధిపత్యాన్ని సవాలు చేస్తున్నాయి. అమెరికా, చైనాల నడుమ వైరుధ్యం పెద్దదవడానికి వెనుక ఇదే కారణం. పశ్చిమ దేశాలలోని కమ్యూనిస్టేతర వామపక్షాలు అమెరికాకు, చైనాకు నడుమ నెలకొన్న శతృత్వాన్ని రెండు సామ్రాజ్యవాద దేశాల మధ్య వైరుధ్యంగా పరిగణిస్తున్నాయి. ఆ విధంగా పరిగణించడం ద్వారా అవి తమ సైద్ధాంతిక దృక్కోణాన్ని మూడు విధాలుగా సమర్థించుకుంటున్నాయి. మొదటిది: అమెరికాకు, చైనాకు నడుమ వైరుధ్యం ఎందుకు పెరుగుతోందో వివరించగలుగుతున్నాయి. రెండవది: అందుకోసం అవి లెనినిస్టు అవగాహనను లెనినిస్ట సిద్ధాంత చట్రంలో ఉపయోగిస్తున్నాయి. మూడవది: చైనా ఒక ఎదుగుతున్న సామ్రాజ్యవాద దేశంగా విమర్శించడం ద్వారా చైనాలో ఒక పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ నిర్మాణం జరుగుతోందన్న తమ అతి-వామపక్ష (అల్ట్రా-లెఫ్ట్) విమర్శను సమర్థించుకుంటున్నాయి. ఈ తరహా విమర్శ ద్వారా ఆ వామపక్ష శక్తులు తెలిసో, తెలియకో చైనాకు వ్యతిరేకంగా అమెరికన్ సామ్రాజ్యవాదం సాగిస్తున్న కుట్రలకు తోడ్పడుతున్నాయి. అమెరికా, చైనాలు రెండూ సామ్రాజ్యవాద దేశాలే గనుక వాటిలో ఒకదానికి వ్యతిరేకంగా రెండో దేశాన్ని బలపరచడంలో అర్థం లేదన్న నిర్ధారణకు వారి వాదనలు దారి తీస్తాయి. ఇంకాస్త దారి తప్పితే ఆ రెండు దేశాల్లోనూ తక్కువ ప్రమాదకారిగా ఉన్న అమెరికాను సమర్థించి చైనాను వ్యతిరేకించడానికి కూడా దారి తీయవచ్చు. ఏ విధంగా చూసినా ఆ వైఖరి చైనా విషయంలో అమెరికా అవలంబిస్తున్న దూకుడును వ్యతిరేకించాల్సింది పోయి, గందరగోళ పరుస్తున్నది. ఇప్పుడు ఈ రెండు దేశాలూ అనేక వర్తమాన పరిణామాలపై పరస్పరం తలపడుతున్నాయి. ఆ సందర్భాలలో అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించే వైఖరి తీసుకునే బదులు మౌనం వహించడానికి దారి తీస్తుంది.పశ్చిమ దేశాల సామ్రాజ్యవాద శక్తులను మామూలుగా వ్యతిరేకించే వామపక్షాలు (పశ్చిమ దేశాల లోనివి) సైతం ఆ సామ్రాజ్యవాదం తీసుకుంటున్న చర్యలను సమర్థిస్తున్న సందర్భాలు ఉన్నాయి. స్లోబోడెన్ మిలోసెవిచ్ సెర్బియాను పరిపాలిస్తున్నప్పుడు ఆ దేశంపై బాంబుల దాడికి సామ్రాజ్యవాదులు పూనుకున్నప్పుడు ఆ విధంగానే సమర్థించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఉక్రెయిన్ యుద్ధంలో కూడా ఉక్రెయిన్‌కు నాటో దేశాల మద్దతును సమర్థిస్తున్నారు. దిగ్భ్రమ గొలిపే విధంగా గాజాలో పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ సామ్రాజ్యవాదుల మద్దతుతో కొనసాగిస్తున్న మానవ హననాన్ని వాళ్ళు వ్యతిరేకించడంలేదు. చైనా విషయంలో సామ్రాజ్యవాదులు అనుసరిస్తున్న దూకుడు విషయంలో పశ్చిమ దేశాల వామపక్ష శక్తుల వైఖరి పెద్దగా భిన్నంగా లేకపోవడం కూడా ఈ ధోరణిలో అంతర్భాగవే. సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో శ్రామికవర్గపు ధోరణులకు, వారి ప్రయోజనాలకు అక్కడి వామపక్ష శక్తులు సామ్రాజ్యవాదం విషయంలో అనుసరిస్తున్న వైఖరి పూర్తి భిన్నంగా ఉంది. అక్కడి కార్మికవర్గం ఉక్రెయిన్‌లో నాటో కొనసాగిస్తున్న పరోక్ష యుద్ధాన్ని చాలా గట్టిగా వ్యతిరేకిస్తోంది. ఉక్రెయిన్‌లో ఉపయోగించడానికి ఉద్దేశించిన ఆయుధాలను ఓడలకు ఎక్కించడానికి యూరోపియన్ కార్మికులు వ్యతిరేకించారు. ఆ వ్యతిరేకత అంత ఆశ్చర్యం కలిగించేది కాదు. ఎందుకంటే, ఉక్రెయిన్ యుద్ధం కారణంగా యూరప్‌లో ద్రవ్యోల్బణం తీవ్రంగా పెరిగి అక్కడి కార్మికుల మీద తీవ్రమైన ప్రభావాన్ని చూపింది. ఆ యుద్ధాన్ని అక్కడి వామపక్షాలు వ్యతిరేకించకపోవడంతో ఆ కార్మికులు చాలామంది ఇప్పుడు మితవాద ప్రతిపక్ష పార్టీల వైపు సానుకూలతను ప్రదర్శిస్తు న్నారు. ఈ మితవాద పార్టీలు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకమే మీ కాదు. కాని అవి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికార పార్టీని విమర్శిస్తాంటాయి (ఇటలీలో మెలనీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అదే మాదిరిగా చేశాడు. అధికారం లోకి రాగానే సామ్రాజ్య వాదాన్ని పూర్తిగా బలపరుస్తున్నాడు.). ఈ పరిస్థితులలో పశ్చిమ దేశాల్లో వామపక్ష శక్తులు సామ్రాజ్య వాదం పట్ల మెతకగా వ్యవహరించడం వలన అక్కడి రాజకీయ బలాబలాలు మితవాదం వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నాయి. చైనా ఒక పెట్టుబడిదారీ దేశం అని, అందుచేతనే ప్రపంచవ్యాప్తంగా తన సామ్రాజ్యవాద కార్యకలాపాలను విస్తరించే క్రమంలో అమెరికాతో వైరం పాటిస్తోందని భావిస్తున్నవారు "పెట్టుబడిదారీ" అంతా ''చెడ్డది'' అని, ''సోషలిస్టు'' అంతా ''మంచిది'' అని కలగాపులగం చేస్తున్నారు. "నా దృష్టిలో సోషలిజం అనేది ఏ విధంగా ఉంటుందో (అది ఒక ఆదర్శప్రాయమైన దృష్టి) ఇప్పుడు కొన్ని విషయాలలో చైనాలో అందుకు భిన్నంగా జరుగుతోంది గనుక చైనా సోషలిస్టు దేశం కాజాలదు. కనుక చైనా పెట్టుబడిదారీ దేశమే" అనే విధంగా వారి అభిప్రాయం ఉంటుంది. ''పెట్టుబడిదారీ'', "సోషలిస్టు" అనే పదాలకు నిర్దిష్టమైన అర్థాలు ఉన్నాయి. నిర్దిష్టమైన గతిసూత్రాలతో అవి ముడిపడి వున్నాయి. కొన్ని మౌలిక ఆస్తి సంబంధాలలో అవి వేళ్ళూనుకుని ఉన్నాయి. చైనాలో పెట్టుబడిదారీ రంగం గణనీయంగా ఉందన్నమాట నిజం. అంటే అక్కడ కొన్ని పెట్టుబడిదారీ ఆస్తి సంబంధాలు ఉన్నాయి. ఐతే చైనా ఆర్థిక వ్యవస్థలో అత్యధిక భాగం ప్రభుత్వ ఆధీనంలో ఉంది. అదంతా కేంద్రీకృతంగా నిర్దేశించబడుతోంది. అందుచేత "సద్యోజనిత" (స్పాంటేనియస్) స్వభావంతో స్వయంచలితంగా ఉండే పెట్టుబడిదారీ ధోరణిలోకి అది జారిపోకుండా ఉంచుతోంది. చైనా ఆర్థిక వ్యవస్థలో, అక్కడి సమాజంలో జరుగుతున్న వాటిలో చాలా అంశాలను ఎవరైనా విమర్శించవచ్చు. కాని అది మొత్తంగా పెట్టుబడిదారీ వ్యవస్థ అని నిర్ధారించి, అందుచేతనే సామ్రాజ్యవాదులతో సరిసమానంగా తానూ అదే తరహాలో వ్యవహరిస్తోందని చెప్పడం సత్యదూరం ఔతుంది. అది విశ్లేషణ పరంగా పొరపాటు మాత్రమే కాదు. ఆచరణలో అటువంటి అవగాహన అటు సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో, ఇటు మూడవ ప్రపంచ దేశాలలో ఉన్న కార్మికవర్గ ప్రయోజనాలకు భిన్నమైన దిశలో కార్యాచరణకు దారి తీస్తుంది. ఐతే ఇక్కడ ఒక ప్రశ్న వెంటనే ఉత్పన్నమౌతుంది. అమెరికా-చైనాల నడుమ వైరుధ్యం రెండు సామ్రాజ్యవాద దేశాల నడుమ ఉండే వైరుధ్యం కాకపోతే, ఇటీవల కాలంలో అది అంత ప్రముఖంగా ఎందుకు ముందుకొచ్చింది? దీనిని తెలుసుకోవాలంటే మనం రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన వెనువెంటనే ఉన్న కాలానికి వెళ్ళాలి. ఆ యుద్ధంలో పెట్టుబడిదారీ వ్యవస్థ బాగా బలహీనపడింది. తన ఉనికే కొనసాగదేమో అన్నంత వాతావరణం ఏర్పడింది. సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లోని కార్మికవర్గం యుద్ధానికి ముందున్న భారీ స్థాయి నిరుద్యోగాన్ని గాని, దారిద్ర్యాన్ని గాని భరించడానికి ఇప్పుడు సిద్ధంగా లేదు. మరోపక్క సోషలిజం ప్రపంచ వ్యాప్తంగా ఎంతో పురోగమించింది. వలస, అర్ధవలస పాలనకు వ్యతిరేకంగా మూడో ప్రపంచదేశాల్లో విముక్తి పోరాటాలు తారాస్థాయికి చేరాయి. తన మనుగడను నిలుపుకోవడం కోసం పెట్టుబడిదారీ వ్యవస్థ చాలా రాయితీలు ఇవ్వక తప్పలేదు. సార్వత్రిక వయోజన ఓటు హక్కు, ప్రభుత్వ సంక్షేమ చర్యలు, మార్కెట్‌లో కొనుగోలు శక్తిని నిలబెట్టడం కోసం ప్రభుత్వ ప్రత్యక్ష జోక్యం, అన్నింటికీ మించి వలస దేశాల రాజకీయ స్వాతంత్ర్యాన్ని అంగీకరించడం జరిగాయి.రాజకీయంగా వలస విధానం అంతం అయిందంటే దానర్ధం ఆర్థికంగా వలసాధిపత్యం ముగిసిందని కాదు. అంతవరకూ సంపన్న పెట్టుబడిదారీ దేశాల పెత్తనం కింద ఉన్న మూడో ప్రపంచ దేశాల వనరుల మీద అదుపు కొత్తగా స్వతంత్రం పొందిన దేశాలకు దక్కిందని అనుకోరాదు. నిజానికి అటువంటి పెత్తనం కోసం పోరాడిన ఆర్బెంజ్, మొస్సాదె, అలెండీ, చెడ్డీ జగన్, లుముంబా తదితర నేతల నాయకత్వాలలోని ప్రభుత్వాలను కూలదోసేవరకూ సామ్రాజ్యవాదం చాలాకాలం పాటు తీవ్ర స్థాయిలో పోరాడుతూనే వుంది. ఐనా, కొత్తగా స్వతంత్రం పొందిన దేశాల ఆధీనంలోకి ఆ యా దేశాల వనరుల మీద ఆధిపత్యం [illegible] నిలవరించలేకపోయింది. పెట్టుబడి కేంద్రీకరణ ఉన్నత స్థాయికి చేరి, అంతర్జాతీయ పెట్టుబడి, ముఖ్యంగా అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి రూపం తీసుకోవడంతో పరిస్థితి మళ్ళీ సామ్రాజ్యవాదానికి అనుకూలంగా మారింది. దానికి సోవియట్ యూనియన్ పతనం తోడైంది. ఈ సోవియట్ పతనం సైతం అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి పాత్ర లేకుండా జరిగినది కాదు. ప్రపంచీకరణ ఉచ్చులోకి దేశాలను లాగి, ప్రపంచవ్యాప్త ద్రవ్య పెట్టుబడి ప్రవాహాల వేగానికి అవి లోబడేలా చేసింది సామ్రాజ్యవాదం. నయా ఉదారవాద విధానాలను గనుక ఆ దేశాలు అమలు చేయకపోతే ఆ అంతర్జాతీయ పెట్టుబడులు వెనక్కి పోతాయని బెదిరించి ఆ విధానాలు అమలు జరిగేట్టు చేసింది. దాని ఫలితంగా ఆ యా దేశాల ఆర్థిక వ్యవస్థలు ప్రభుత్వ నియంత్రణ కింద నడిచే పరిస్థితి లేకుండా పోయింది. మూడవ ప్రపంచ దేశాల వనరుల్లో చాలా భాగం మళ్ళీ సామ్రాజ్యవాదుల ఆధీనంలోకి వచ్చి చేరింది. ఆ మూడో ప్రపంచ దేశాలలో భూమిని ఏ విధంగా వినియోగించాలన్నది సైతం సామ్రాజ్యవాదవే నిర్దేశిస్తున్నది. సామ్రాజ్యవాద పెత్తనం మళ్ళీ బలపడిన నేపథ్యంలో మనం అమెరికా-చైనాల నడుమ వైరుధ్యాన్ని చూడాలి. ఉక్రెయిన్ యుద్ధంతో సహా అనేక వర్తమాన పరిణామాలను కూడా ఈ నేపథ్యంలోనే చూడాలి. సామ్రాజ్యవాదం తిరిగి బలపడిన తీరులో రెండు ధోరణులు కనపడతాయి: మొదటిది: చైనా తదితర దేశాల నుండి వచ్చే సరుకులకు సంపన్న దేశాలలో ప్రవేశానికి అవకాశం కల్పించడం, సంపన్న దేశాల నుండి చైనా వంటి దేశాలకు పరిశ్రమలను తరలించడం. ప్రపంచ డిమాండ్‌ను అందుకోడానికి వీలుగా ఆ దేశాలలో చౌకగా లభించే కార్మిక శ్రమశక్తిని వాడుకోవడం దీని ఉద్దేశ్యం. దీని ఫలితంగా చైనా తదితర దేశాల ఆర్థిక పురోగతి వేగం పుంజుకుంది (ఏ దేశాలలోకి సంపన్న దేశాల పరిశ్రమలను తరలించారో, ఏ దేశాల నుండి సంపన్న దేశాలు సరుకుల ప్రవేశానికి అనుమతించాయో ఆ దేశాలలో మాత్రమే). చైనాలో ఆర్థిక పురోగతి ఏ స్థాయికి చేరిందంటే ఆఖరికి అమెరికా కూడా చైనా తనకు ప్రమాదకారిగా తయారు కాగలదని భావించసాగింది. రెండవ ధోరణి: అమెరికాలో ''హౌసింగ్'' బుడగ పేలిపోయి, దాని పర్యవసానాలు అంటువ్యాధి మాదిరిగా మొత్తం నయా ఉదారవాద పెట్టుబడిదారీ వ్యవస్థనే చుట్టుముట్టి సంక్షోభంలోకి నెట్టింది. ఈ రెండు కారణాల రీత్యా, ఇప్పుడు అమెరికా తన ఆర్థిక వ్యవస్థను చైనా, తదితర దేశాల నుండి వచ్చిపడే దిగుమతుల నుండి రక్షించుకోవాలని చూస్తోంది. ఇప్పటిదాకా, ఈ దిగుమతుల వెనక ప్రధాన పాత్ర అమెరికన్ పెట్టుబడిదే. ఐనప్పటికీ, అవి అదే మాదిరిగా కొనసాగితే అమెరికాలోని పరిశ్రమలు మూతబడక తప్పదు. మొదట్లో చైనాలో చేపట్టిన "ఆర్థిక సంస్కరణలను" చాలా గొప్పగా శ్లాఘించిన అమెరికా ఇప్పుడు చైనా ''తోక కత్తిరించాలని'' మాట్లాడుతోంది. ఈ మార్పు వెనుక నయా ఉదారవాద వ్యవస్థ కూరుకుపోయిన సంక్షోభం పాత్ర ఉంది. అందులోంచి బైటపడడానికి మళ్ళీ సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవాలి. అదొక్కటే దాని ముందున్న దారి. కాని, చైనా, ఆ దేశం ప్రేరణతో మరికొన్ని దేశాలు ఆ ఆధిపత్యాన్ని సవాలు చేస్తున్నాయి. అమెరికా, చైనా ల నడుమ వైరుధ్యం పెద్దదవడానికి వెనుక ఇదే కారణం. పెట్టుబడిదారీ వ్యవస్థలో సంక్షోభం ముదురుతున్న కొద్దీ, మూడవ ప్రపంచ దేశాలను అణచివేయడం కూడా పెరుగుతుంది. సామ్రాజ్యవాద ఒత్తిళ్ళకు తలొగ్గి ఈ దేశాలు అమలు చేస్తున్న "పొదుపు చర్యల" ఫలితంగా తాము చెల్లించవలసిన విదేశీ రుణ వాయిదాలను చెల్లించలేని స్థితిలో మూడవ ప్రపంచ దేశాలు పడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో వాటికి చైనా సహాయం అందిస్తోంది. ఆ తోడ్పాటు అందుకుంటున్న మూడవ ప్రపంచ దేశాలు సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని ప్రతిఘటిస్తున్నాయి. దాంతో అమెరికా-చైనా వైరుధ్యం మరింత తీవ్రం కానుంది. దాంతోపాటు చైనా వ్యతిరేక ప్రచారమూ పశ్చిమ సంపన్న దేశాలలో మరింత ఎక్కువ కానుంది.

## మైనార్టీ సంక్షేమ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 11న ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం నందు జరుగు మైనార్టీ సంక్షేమ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రభ కాలనీలోని తన క్యాంపు కార్యాలయం నందు నియోజకవర్గ మైనార్టీ ముఖ్య నాయకులతో బుధవారం ఆయన సమావేశమయ్యారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని ఏటా నవంబర్ 11న మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోందని మల్లాది విష్ణు అన్నారు. ఆ మహనీయుని స్ఫూర్తితో రాష్ట్రంలోని మైనార్టీ వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. మైనార్టీ సంక్షేమానికి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అన్ని అంశాలను సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేసి చూపారన్నారు. అటువంటి ముఖ్యమంత్రికి అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అందరూ కలిసికట్టుగా స్టేడియం నందు జరుగు వేడుకలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అఫ్రోజ్, హఫీజుల్లా, అబ్దుల్ నజీర్, ఎస్.కె.ఇస్మాయిల్, ఎండి ఇస్మాయిల్, ఎస్.డి.బాబు, షేక్ మస్తాన్, ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్



నరసాపురం, నవంబరు 8 (ప్రజాపాలన ప్రతినిధి) :స్థానిక వై.ఎన్ కళాశాల పిజి సెంటరు, సెమినారు హాలు, ఆడిటోరియంలను జిల్లా కలెక్టరు పి ప్రశాంతి బుధవారం పరిశీలించారు. రానున్న సాధారణ ఎన్నికలలో నరసాపురం నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల సామాగ్రిని తాత్కాలికంగా భద్రపరిచేందుకు, డిస్ట్రిబ్యూషన్ సెంటరు ఏర్పాటుకు, శిక్షణాతరగతుల నిర్వహణకు అనువైన గదులను కలెక్టరు పి. ప్రశాంతి, జిల్లా ఎస్పీ యు.రవిప్రకాష్, జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వై.ఎన్ కళాశాల పిజి సెంటరు, సెమినార్ రూములు, ఆడిటోరియంలను క్షుణ్ణంగా పరిశీలించి, భద్రతాఏర్పాట్లపై ఎస్పీతో చర్చించారు. గదుల విస్తీర్ణం, విద్యుత్తు, కిటికీలు, చుట్టూ ప్రహరీ, మెయిన్ గేటు భద్రత, శానిటేషన్, పార్కింగు ప్లేసు తదితర అంశాలను కలెక్టరు, ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికల ప్రక్రియ సజావుగా, శాంతియుత వాతావరణంలో జరిగేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ఎన్నికల అనుభవాలు దృష్టిలో పెట్టుకుని ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నరసాపురం నియోజకవర్గ పరిధిలో ఎన్నికల ప్రక్రియ జరిపేందుకు ఈవిఎంలు, వివి ప్యాడ్స్ తదితర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచేందుకు తాత్కాలిక గోడౌన్లు, ఎలక్షను అధికారులకు, సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించడానికి, పోలింగు సామాగ్రి పంపిణీ తదితర వాటి నిమిత్తం వైఎన్ కలశాలను పరిశీలించడం జరిగిందని కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఆర్డీవో యం అచ్యుత అంబరీష్, తహశీల్దారు ఎస్ఎం ఫాజిల్, రెవిన్యూ, సర్వే సిబ్బంది, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి పోలీసులు వైసిపి వాళ్లపై కేసులు పెట్టరా?




రాజుపాలెం- ప్రజాపాలన : సత్తెనపల్లి రూరల్ మండలంలో ప్రభుదాస్ అనే వ్యక్తి అధికారపార్టీలో నుండి విపక్ష పార్టీలో చేరి పనిచేస్తున్నాడని, సభ్య సమాజం ఏమనుకుంటారో అని కూడా లేకుండా స్వంత విన్నిని బలాత్కరించబోయాడని తప్పుడు కేసు అధికారపార్టీ వాళ్ళు పెడితే ఎస్..బాస్! అంటూ గుడ్డిగా కేసు కట్టిన సత్తెనపల్లి పోలీసులు రాజుపాలెం మండలం ఉప్పలపాడు కేసులో మౌనం దాల్చడానికి కారణం ఏంటి? 60 ఏళ్ళ మహిళను చెరబట్టాలని చూసిన వైసిపికి చెందిన వేల్పుల నాగేశ్వరరావుపైన ఎందుకు కేసు పెట్టరు? సదరు మహిళ ధైర్యంగా ఫిర్యాదు చేసినా పట్టించుకోరా? ఆమె తరఫున విపక్ష పార్టీలు చేస్తున్న ఆందోళనలు పోలీసులకి కనిపించడం లేదా? కేసు పెట్టాలంటే అంబటి రాంబాబు అనుమతి కావాలా? పోలీసులకి జీతాలు ఇస్తుంది ప్రజల డబ్బా? అంబటి రాంబాబు డబ్బా? పోలీసులు కూడా మానవత్వం ఉన్న మనుషులేనన్న భావన ప్రజల్లో పోకముందే తక్షణమే ఉప్పలపాడు మహిళకి న్యాయం చేయాలి. లేనిపక్షంలో ఆమె తరఫున పోరాటం ఉధృతం చేస్తాం. నిందితునిపై తక్షణమే నాన్-బెయిల్ కేసు పెట్టి భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు ఎవరూ దిగకుండా హెచ్చరికలు చేయాల్సిన పోలీసులు నిందితుని తరఫున ఉదారతని ప్రదర్శించడం సిగ్గుచేటైన విషయం.

## మెరుగైన ఫలితాలకు కార్యాచరణ రూపొందించాలి



నూజివీడు, నవంబర్ 08, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణంలోని ఎస్ఆర్ఆర్ బాయ్స్ హై స్కూల్ ఆవరణంలో డివిజన్ జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులకు బుధవారం కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఈవో సేవ్యా మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల హాజరు శాతం, ఆటలు, విద్యలలో మరిన్ని మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణతో ముందడుగు వేయాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని పాఠశాలల అభివృద్ధి కోసం "నాడు %--% నేడు" అనే పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. అవసరమైన నూతన భవనాలు, అదనపు తరగతి గదులు, డిజిటల్ క్లాస్ రూమ్స్, జగనన్న విద్యా కిట్లు, విద్యార్థులకు యూనిఫార్మ్ వంటి అనేకమైన పథకాల ద్వారా కార్పొరేట్ స్థాయి విద్యకు పోటీగా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పాఠశాల నూరు శాతం ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులంతా ఐకమత్యంగా కృషి చేయాలని సూచించారు. ఎడ్యుకేషన్ చీఫ్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ వీడియోను ఉపాధ్యాయులు తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ బాయ్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ భాగవతుల హేమలత, జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వివిఎన్ సత్యనారాయణ, అబ్బాస్, నాగేంద్రరావు, వివిధ జడ్పీ హైస్కూల్ కు చెందిన ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# పల్లెర్లమూడి గాంధీ దంపతులు ఆదర్శనీయులు

### ఘనంగా మాజీ సర్పంచ్ కంభంపాటి వెంకయ్య, నారాయణమ్మ, దంపతుల విగ్రహ ప్రతిష్ట



నూజివీడు, నవంబర్ 08, ప్రజాపాలన ప్రతినిధి: పల్లెర్లమూడి గాంధీగా పేరుగాంచిన నూజివీడు మండలం పల్లెర్లమూడి గ్రామ మాజీ సర్పంచ్ స్వర్గీయ కంభంపాటి వెంకయ్య, నారాయణమ్మ దంపతుల విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రతిష్టించిన విగ్రహాలను స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు మాజీ సభ్యులు తుమ్మల రమేష్ చంద్రబోస్, రైతు సంఘంనేత వేములపల్లి శ్రీనివాస్, కంభంపాటి గోవర్ధన్ రావు, కంభంపాటి శ్రీమన్నారాయణ, కంభంపాటి రవికుమార్, నందమూరి శోభారాణి, విశ్వేశ్వరరావు దంపతులు, లింగం రాణి దంపతులు, కొడాలి ప్రమీళా రాణి దంపతులు, కంభంపాటి రాజాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతు సంఘంనేత వేములపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ యనమదల దాసు, అట్లూరి చారిటబుల్ ట్రస్ట్ అధినేత అట్లూరి రమేష్ టీడీపీ సీనియర్ నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ తదితరులు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ చూపిన మార్గంలో పయనిస్తూ పల్లెర్లమూడి గాంధీగా పేరుగాంచిన కంభంపాటి వెంకయ్య గ్రామ సర్పంచ్ గా కొనసాగిన కాలంలో గ్రామంలోని ప్రతి ఒక్కరూ చదవాలనే సదుద్దేశ్యంతో అనేక సంస్కరణలను ప్రవేశపెట్టి అమలు చేసారన్నారు. బడి ఈడు పిల్లలు, పనిలో కాకుండా బడిలోనే ఉండాలనే నినాదంతో ఆయన అవిశ్రాంత కృషి చేశారన్నారు. పాఠశాల నిర్మాణం కోసం సమీప గ్రామాలకు చెందిన ప్రజలందరిని ఒకే తాటిపైకి తెచ్చి పాఠశాలల నిర్మాణం అయ్యేవిధంగా కృషి చేశారన్నారు. పల్లెర్లమూడికి రహదారులను విడగొట్టడంలో ఆయన చేసిన సేవ ఎనలేనిదని కొనియాడారు. మంచినీటి సరస్సులు, రక్షిత మంచినీటి పథకాల నిర్మాణం చేపట్టి గ్రామంలో మంచినీటి సమస్య లేకుండా చేసిన ఘనుడని కీర్తించారు. నేటి తరం నాయకులు, విద్యార్థులకు కంభంపాటి వెంకయ్య జీవిత చరిత్ర తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారిని నిత్యం స్మరించుకునే రీతిలో విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. విగ్రహాల ప్రతిష్ట అనంతరం శిలాఫలక ఆవిష్కరణని చేపట్టారు. వేములపల్లి సీతారావమ్మ, వేములపల్లి శ్రీనివాసరావు, వేములపల్లి మస్తాన్ రావు, వేములపల్లి శ్రీహరి, విద్యార్థుల తరఫున ఉప్పలపాటి శ్రీనివాసరావు, కంభంపాటి రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అనంతరం, అన్నదాన కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంతో పల్లెర్లమూడి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## నేటి నుండి "పల్లెకు పోదాం" కార్యక్రమం ప్రారంభం




నూజివీడు, నవంబర్ 08, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు మండలంలో రేపటి నుండి "పల్లెకు పోదాం" అనే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ వేమూరి విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయంలో ఆయన బుధవారం మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు "పల్లెకు పోదాం" కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేసిన వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు చేపడుతున్నట్లుగా ఆయన వివరించారు. ఈనెల 9వ తేదీన మండలంలోని ముక్కొల్లుపాడు గ్రామంలో పల్లెకుపోదాం అనే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లుగా తెలిపారు. ఈనెల 10న అన్నవరం గ్రామం, 14న బత్తులవారి గూడెం, 15న బోర్వంచ, 16న దేవరగుంట, 17న దిగవల్లి, 20వ తేదీన హనుమంతుని గూడెం, 21న గొల్లపల్లి -2, గొల్లపల్లి -1 లో 22వ తేదీన, తూర్పు దిగవల్లి గ్రామంలో 23వ తేదీన పల్లెకు పోదాం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమాలకు అన్ని శాఖలకు చెందిన అధికారులతో పాటు ఆయా గ్రామాలలోని సచివాలయాల పరిధిలోకాల ప్రజలు హాజరుకావాలని కోరారు.

### దొంగతనం కేసులో ముద్దాయికి 6 నెలలు జైలు శిక్ష



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 8 : విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలంలో శోంట్యము గ్రామంలో అభయాంజనేయ స్వామి గుడిలో దొంగతనం కేసులో, క్రైమ్ ఎస్ఐ మన్మధరావు తెలిపిన వివరాలు ప్రకారం వడ్డే మోషి వయసు 21 సంవత్సరాలు ముద్దాయి కేసును విచారించిన భీమిలి 15వ అదనపు మెట్రోపాలిటన్ కోర్టు జడ్జ్ విజయలక్ష్మి కేసును విచారించి ఆరు నెలల జైలు శిక్ష పాటు 1000 రూపాయలు జరిమానాను విధించారు.






















# పేదల జీవన ప్రమాణాలు పెంపే ధ్యేయం

## రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : దేశంలో సామాజిక న్యాయం నినాదంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సాధికారత దిశగా చిత్తశుద్ధితో అడుగులు వేస్తున్నారని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. బుధవారం 58 వ డివిజన్ 260 వ వార్డు సచివాలయ పరిధిలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డితో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కనకదుర్గా నగర్, ఆంధ్రప్రభ కాలనీ, ఆంధ్రపత్రిక కాలనీలలో విస్తృతంగా పర్యటించారు. 252 గడపలను సందర్శించి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మౌలిక సదుపాయాలపై ప్రజలను ఆరా తీశారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్ల కాలంలో ఈ ప్రాంతం ఎంతగానో మార్పు చెందిందని స్థానికులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లాది విష్ణుని దుశ్శాలువలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అభివృద్ధి నిరంతరం ప్రక్రియగా కొనసాగుతున్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. అనంతరం ప్రజలతో మమేకమై గ్రీవెన్స్ స్వీకరించారు. కూలిన సైడ్ డ్రెయిన్ల పునరుద్ధరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయవలసిందిగా ఇంజనీరింగ్ విభాగానికి సూచించారు. రాష్ట్రంలో భౌతిక దాడులు, ఆటవిక రాజ్యం, అరాచక పాలన సాగింది ముమ్మాటికీ చంద్రబాబు హయాం లోనే నని మల్లాది విష్ణు విమర్శించారు. తెలుగుదేశం నేతలు గవర్నర్ ను కలవడం పట్ల ఆయన తీవ్రంగా స్పందించారు. గవర్నర్ వ్యవస్థను రద్దుచేయాలని గతంలో ఊకదంపుడు ఉపన్యాసాలిచ్చిన తెలుగుదేశం నేతలు మరలా ఏ ముఖం పెట్టుకుని ఆయనను కలిశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీ పాలనలో మంత్రి నుంచి ఎమ్మెల్యే వరకు, సర్పంచ్ నుంచి జన్మభూమి గ్రామ కమిటీ సభ్యుడి దాకా సాగించిన దౌర్జన్యకాండ అంతాఇంతా కాదని మల్లాది విష్ణు పేర్కొన్నారు. కుటుంబ సమేతంగా శ్రీవారి దర్శనానికి వచ్చిన అమిత్ షా కాన్వాయ్ ను వెంబడించి మరీ ఆనాడు టీడీపీ శ్రేణులు కర్రలు, రాళ్లతో దాడికి తెగబడ్డారని గుర్తుచేశారు. తహసిల్దార్ వనజాక్షిపై చింతమనేని దాడి చేస్తే తప్పు ఆవెందేనంటూ రౌడీని వెనకేసుకొచ్చారన్నారు. ఇటువంటి భయానక ఘటనలు టీడీపీ ప్రభుత్వంలో అనేకం చోటుచేసుకున్నాయని.. ముఖ్యంగా ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ పై జరిగిన దాడిని నగర ప్రజలు నేటికీ మరచిపోలేదన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాతనే రాష్ట్రంలో మరలా ప్రశాంతత నెలకొందన్నారు. కనుక గోబెల్స్ ప్రచారాలను మానుకోవాలని టీడీపీ నేతలకు హితవు పలికారు. అనంతరం నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ అందిస్తున్న సుపరిపాలన చూసి టిడిపి నేతలు విషం కక్కుతున్నారని మండి పడ్డారు. పేద ప్రజలకు సంక్షేమం అందించడంలో ఆంధ్ర రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఉందని తెలిపారు. అది చూసి ఓర్వలేక టీడీపీ నేతలు నీచ రాజకీయాలు చేయడం సరికాదన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు చంద్రబాబుకి మరోసారి గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు అవుతు శ్రీనివాసరెడ్డి, అఫ్రోజ్, తోపుల వరలక్ష్మి, యక్కల మారుతి, గోపాలరెడ్డి, సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, మోహన్ రావు, బొందిలి శైలజా, శోభన్, వసంత్, ఇతర నాయకులు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు



కాశినాయన, ప్రజాపాలన ప్రతినిధి :: నవంబరునెల11న జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోనిరెడ్డికొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలలోబుధవారంవిద్యార్థులకుడ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ప్రధానోపా ధ్యాయులు రవీంద్రబాబు ఆధ్వర్యం లో జరిగిన ఈ చిత్రలేఖనం పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. సేవ్ గర్ల్ చైల్డ్, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అంశాలపై విద్యార్థులు చిత్రాలు వేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్, హెచ్ఎం రవీంద్రబాబు మాట్లాడుతూ విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీసేందుకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించా మన్నారు. విజేతలకు జాతీయ విద్యా దినోత్సవం అయిన నవంబర్ 11వ తేదీన బహుమతులు అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాకా చంద్రశేఖర్,విజయలక్ష్మి సురేష్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ పథకం: ఎమ్మెల్యే డాక్టర్ సుధా



కడప జిల్లా బద్వేల్, ప్రజాపాలన ప్రతినిధి :మండలపరిధిలోని తిరువెంగళపురం పంచాయతీ గ్రామం నందు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం సర్పంచ్ నరసింహ ఆధ్వర్యంలో అక్కడి సమస్యల పరిష్కారాన్నికి అధికారి తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని తిరువెంగాపురం లో ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అన్న వివరాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలాజగనన్నఅమలుపలుస్తున్నారని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పోల్ రెడ్డి, జెడ్పిటిసి చిన్న పోల్ రెడ్డి, బోడపాడు రామసుబ్బారెడ్డి ,ఎంపీపీ రవణమ్మ, జిల్లా యువజన నాయకుడు నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి, వెంకటరమణ, వేణుగోపాల్ యాదవ్ తదితర వైసిపి నాయకులు తో పాటు సచివాలయ సిబ్బంది, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 8: భీమిలి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం తగరపువస భీమిలి రోడ్డు లో గల ప్రెస్ క్లబ్లో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడినుగా డీజే. మోహన్ కుమార్ ఉపాధ్యక్షుని జయంత్,ప్రధాన కార్యదర్శి గణపతిరావు సహాయ కార్యదర్శి రోజా,ట్రెజరర్ బోని. ఈశ్వర్ కుమార్ ను అలానే ముఖ్య సలహాదారులుగా పి. రంగ ధమారావు,జి. శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ ను,ఎగ్జిక్యూట్ బాడీ నెంబర్లుగా చిరంజీవి,బోని. ఆదిరాజు,ఏ.త్రిమూర్తులు, బోయ. అప్పల రెడ్డి లను సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు డీజే. మోహన్ మాట్లాడుతూ... విలేకరులు తాలూకా సమస్యలపై అనుక్షణం శ్రమిస్తానని హామీ ఇచ్చారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: చీఫ్ విప్ ముదునూరి



నరసాపురం, నవంబర్ 8 (ప్రజాపాలన ప్రతినిధి) : రైతులకు అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా యంత్ర పరికరాలు పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం 2 రైతు భరోసా కేంద్రంవద్ద బుధవారం జరిగిన రెండవవిడత రైతు భరోసా పి.ఎం కిసాన్ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలో 188 మంది కౌలు రైతులకు రూ. 0.08 కోట్లు, 13123 మంది భూ యజమానులకు రూ. 5.25 కోట్ల నమూనా చెక్కులను ఆయన రైతులకు అందించారు. నరసాపురం, మొగల్తూరు మండలాలకు సంబంధించిన 20 రైతు భరోసా కేంద్రాలు, 20 గ్రూపులకు రూ.1.95 కోట్లు విలువగల 57 వ్యవసాయ పరికరాలను ఆయన పంపిణీ చేశారు. అనంతరం జిల్లా వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో జరిగిన బహిరంగ సభలో వైయస్సార్ రైతు భరోసా రెండో విడత నిధులను విడుదల చేశారని రాష్ట్ర వ్యాప్తంగా 53. 53 లక్షలమంది రైతన్నలకు 22 04.77 కోట్ల రూపాయలు నేరుగా వారిఖాతాలలో జమ అయ్యేటట్లు బటన్ నొక్కి ప్రారంభించారని అన్నారు.రైతుకు ఆర్థిక భరోసాగా ఉండాలని కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు మూడు విడతలుగా 13,500 రూపాయలను ప్రతిఏటా అంద జేస్తున్నామని అన్నారు. నరసాపురం నియోజకవర్గంలో రెండవవిడత ప్రతి రైతుకి నాలుగు వేల రూపాయలు చొప్పున రూ. 5.33 కోట్లు రైతులకు అందజేశామని ఆపదలో ఉన్నప్పుడు రైతులను ఆదుకోవాలని ప్రభుత్వ ఉద్దేశమని ఆయన అన్నారు. వారికి ఏఇబ్బంది వచ్చినా ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన తెలిపారు. చెప్పారు. రొయ్య, చేపలు సాగుచేసే రైతులకు 1.50 పైసలకు ప్రభుత్వం కరెంటు అందిస్తుందని ఇప్పటివరకు 75 కోట్ల 30 లక్షల రూపాయలు రైతులు లబ్ధి పొందారని కౌలు రైతులు పెట్టుబడి సాయాన్ని వినియోగించుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని అన్నారు. ఇది రైతు ప్రభుత్వమ ని ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముదునూరి ప్రసాదరాజు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు బొక్కరాధాకృష్ణ, తిరుమాని బాబ్జి, ఎంపీపీ మైలాబత్తుల సోనీ, ఆత్మ చైర్మన్ కడలి రాంబాబు, గ్రామ సర్పంచ్ టి వెంకటరాజు, కే నరసింహారావు, సంగాని వడ్డి కాసులు, సొసైటీ అధ్యక్షులు దొంగ మురళీకృష్ణ, కంచర్ల బాబులు, అంద్రాజు చల్లారావు, చాగంటి సత్యనారాయణ, వ్యవసాయశాఖ ఏడి ఈ అనిల్ కుమారి, ఏవోలు రాజశేఖర్,అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం...



బద్వేల్ (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలో ఉదయం విద్యార్థి యువజన సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బద్వేల్ పట్టణంలో డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు అన్ని విద్యాసంస్థలను బంద్ విజయవంతం చేయడం జరిగిందన్నారు అన్ని ప్రైవేట్ పాఠశాలలో డిగ్రీ కళాశాలలో జూనియర్ కళాశాలలో ప్రభుత్వ పాఠశాలలో అన్ని మూసి వేయడం జరిగింది కొన్ని పాఠశాలలో స్వచ్ఛందంగా బందు పాటించడం జరిగిందికార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ..... విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో పుట్టుకొచ్చిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రవేట్ బడా పెట్టుబడిదారులకు అప్పగించాలని చూస్తుందని దీనిని వ్యతిరేకిస్తున్నామని అదేవిధంగా విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల్లో నడుస్తున్న స్టీల్ ప్లాంట్ ను మేము నడపలేమంటూ కేంద్రం ఎందుకు చెప్తుందో అర్థం కావడం లేదన్నారు ఆనాడు కరోనా కాలంలో దేశానికే ఆక్సిజన్లు ఇక్కడి నుండి సప్లై చేయడం జరిగింది. అదేవిధంగా ఆనాడు విశాఖ స్టీల్ ప్లాంట్ స్థాపనకై 32 మంది ప్రాణ త్యాగాలు చేస్తే వచ్చిన స్టీల్ ప్లాంట్ ను అటువంటి విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ పురం చేస్తే ఊరుకోమని వారు తెలిపారు అలాగే విభజన చట్టంలో పొందుపరిచిన కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని ఎప్పటి నుండో కోరుతున్నామని అయితే గత ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేశారు అలాగే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకసారి కాక రెండుసార్లు శంకుస్థాపన చేసి శిలాఫలకం ఏర్పాటు చేశారే కానీ కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసిన పరిస్థితి ఎందుకు వైసిపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఉంటున్న పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా కేంద్ర ప్రభుత్వాన్ని అడగడంలో వైసీపీ నిర్లక్ష్యం వహిస్తుందన్నారు ఆంధ్ర ప్రజలకు వైసీపీ ప్రభుత్వం తీవ్ర మోసం చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు వైసీపీ ప్రభుత్వం నాయకులు అవినీతిపై కేంద్ర ప్రభుత్వం చూసి చూడనట్లు ఉందని ఈరోజు వైసిపి ప్రభుత్వం వారిని ప్రశ్నించకుండా ఉందన్నారు రాష్ట్ర అభివృద్ధిని అడగవలసిన ప్రభుత్వం కేంద్రం దగ్గర చేతులు కట్టుకొని ఉండటం తగదన్నారు అదేవిధంగా ఆంధ్రుల పౌరుషాన్ని బిజెపికి తాకట్టు పెడుతుందని ఇప్పటికైనా అధికారం పూర్తి కావస్తుంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసేంతవరకు అలాగే విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాకుండా అడ్డుకుంటామని కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ వచ్చేంతవరకు పోరాటాలు పెద్ద ఎత్తున చేపడతామని అవసరమైతే ప్రజాప్రతినిధులను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ గంగనపల్లి నాగార్జున మహిళ కన్వీనర్ సి గురుదేవి ఉపాధ్యక్షులు ఆంజనేయులు రోషన్ పట్టణ నాయకులు గురవయ్య ఓబుల్ రెడ్డి యువరాజ్ సురేంద్ర సురేష్ బాల గురవయ్య తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా టపాసులు ఉన్న అసంఘీక కార్యక్రమాలు చేసిన చర్యలు తప్పవు - 1టౌన్ సిఐ ఇంద్ర శ్రీనివాస్



గుడివాడ : 1టౌన్ పరిధిలో అక్రమంగా టపాసులు ఉన్న, పేకాట, మత్తు పదర్థలు అమ్మకాలు జరిపిన వారిపై కఠన చర్యలు తప్పవని 1టౌన్ సిఐ ఇంద్ర శ్రీనివాసరావు హెచ్చారించారు. బుధవారం జిల్లా ఎస్పిపి జాషువా, డియస్పి శ్రీకాంత్ అదేశాల మేరకు పట్టణంలోని పలు షాపులను తనీఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. కొంత మంది ప్రభుత్వ అనుమతులు లేకుండా విచ్చల విడిగా దీపావళి మందుగుండు టపాసులు అమ్మకాలు నిర్వహించడం జరుగుందన్నారు. అంటువంటి వారిపై ఇప్పటికే కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. యువత మత్తు పదార్థలకు అలవాటు పడి వారితో కుటుంబాలను కూడ ఇబ్బందులుకు గురిచేస్తున్నరన్నారు. తల్లిదండ్రులు కూడ పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా గంజాయి చాల ప్రమాదకరమైదన్నారు. కళాశాల విద్యుర్థులు చేడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి విద్యాను అభ్యసించి ఉన్నత శిఖారాలను అదురోహించాలన్నారు.

## త్వరలో జరిగే ఎన్నికల్లో వైసిపి మొత్తం ఖాళీ: మాజీ ఎమ్మెల్యే రావి



గుడివాడ : వచ్చే ఎన్నికల్లో వైయస్ఆర్ పార్టీ పూర్తిగా కనుమరుగు కావడం తధ్యమాని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం పార్టీ ఆదేశాల మేరకు గుడివాడ నియోజకవర్గంలోని గుడ్లవల్లేరు మండలంలోని రెడ్డిపాలెం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రజలను ఏవిధంగా మోసం చేసింది ప్రజలకు పూర్తిగా అర్థమైందన్నారు. దళితుల పట్ల అయన అవలభిస్తున్న వైఖరి, దాడులు ఇప్పటికి అర్థమైందన్నారు. వైసిపి ఈ ఎన్నికల్లో పూర్తిగా ఖాళీ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ అడుసుమిల్లి రామ్మోహన్‌రావు, కొడాలి రామరాజు, యూనిట్ ఇంచార్జ్ బెల్లంకొండ ఏడుకొండలు, నాయకలు బెల్లంకొండ రాము, పెన్నరు రమేష్‌బాబు, కొనతం పెద్దిరాజులు, కాగిత రాంబాబు, పామర్తి సాయిబాబు, బెల్లంకొండ లక్ష్మణ, మోదుగమూడి బుచ్చియ్య, పామర్తి పూర్ణచంద్రరావు, కాగిత నాగేశ్వరరావు, కాగిత సర్వేశ్వరరావు, కాగిత నాగబాబు, కాగిత అమలేశ్వరరావు, యార్లగడ్డ భాస్కరరావు, యార్రగడ్డ నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న లింగాలలో సొంత నిధలతో మోటార్లు ఏర్పాటు చేసిన వెనిగండ్ల రాము



గుడివాడ : నందివాడ మండలం చిన్న లింగాలలోని రైతులకు కావలసిన సాగునీటి అందించేందుకు టిడిపి నాయకలు వెనిగల్ల రాము సొంత నిధులు వెంచించి విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేశారు. బుధవారం చిన్న లింగల రైతుల అభ్యర్థన మేరకు టిడిపి నాయకులు వెనిగండ్ల రాము సొంత నిధులతోఏర్పాటు చేసిన లిఫ్ట్ మోటర్లను వెనిగండ్ల రాము ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ పొనుకుమాడు కాలువ ద్వారా సాగునీరు అందకపోవటంతో చినలింగాల రైతులం తీవ్రంగా నష్టపోతున్నరన్నారు. 1160, ఎకరాల అయకట్లు రైతులకు, 150 ఎకరాల ఆక్వాసాగుకు మోటార్లు ద్వార నీటిని అందించవచ్చాన్నారు. చిన్న లింగాల రైత్తులు మాట్లాడుతూ వెనిగండ్ల రాముని సాయం అడిగిన వెంటనే లిఫ్ట్ ఏర్పాటకు మోటార్లు పైపులు సొంత నిధులతో ఏర్పాటు చేయడం అయన గొప్పతానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసం చినరాంబాబు, నాయకులు కొలకలేటి సతీష్, ఆత్కూరి రమణ, ఆత్కూరి మనోజ్, ఆత్కూరి ఆంజనేయులు, కొలకలేటి బసవరాజు, దాసం సుబ్బయ్య, పాతూరి నరసింహారావు, కొలకలేటి శివరామకృష్ణప్రసాద్, గోగా సత్యనారాయణ, కొలకలేటి పాండురంగారావు, కొమ్మనబోయిన రామకృష్ణ, గోపి, చోడిబోయిన కాశి, దాసం యశ్వంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రొంపిచర్ల ఎస్సై తీరుపై జిల్లా ఎస్పీకి , కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన డాక్టర్ కడియాల




పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 8. (ప్రజా పాలన ప్రతినిధి.): నరసరావుపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిపై అక్రమ కేసులు పెట్టిన నిరసనన్తా నరసరావుపేటలోనిపల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం మరియు కడియాల హాస్పిటల్ ప్రాంగణం నుండి భారీ ర్యాలీ తో జిల్లా ఎస్పీ ఆఫీసులో మరియు కలెక్టర్ ఆఫీసుల్లో ఫిర్యాదు చేయడం జరిగింది. రొంపిచర్ల ఎస్సై రవీంద్ర ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూసోషల్ మీడియాలో వివాదాస్పద మైనటువంటి పోస్టులు పెట్టాడంటూ నిన్న ఉదయం అరెస్టు చేసిన శ్రీనివాసులు రెడ్డిని ఉన్న సాయంత్రానికి అది మద్యం కేసుగా మారి రిమాండ్ పంపించటం దారుణం అని అన్నారు. ఈరోజు రాష్ట్రంలో సాండ్, వైన్, మైన్ ప్రభుత్వం తరపున అమ్ముతుంది అలాగే అక్రమంగా అమ్ముతుంది వైసిపి నాయకులు కార్యకర్త లేనని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు , తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అరవింద్ బాబు , రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల మాజీ కార్పొరేషన్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు , తెలుగుదేశం పార్టీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ , పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుమత కోటిరెడ్డి , తెలుగు యువత నాయకులు మారుతి , నాగూర్ , జగ్గయ్య మరియు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగు యువత నాయకులు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మండలంలో పని చేయని చేతిపంపులు.. పట్టించుకోని అధికారులు




కశినాయన ప్రజా పాలన ప్రతినిధి: కడప జిల్లా కాశీనయన మండలం లోని చెన్నారము రెడ్డి కొట్టాల అంగంపల్లి కోడిగుడ్లపాడు మిద్దెల కొండపేట ఎస్సీ కాలనీ సాయి శెట్టి పల్లె ఇటుకలపాడు అంబవరం మండలంలో పలు గ్రామాల్లో ప్రజలు రైతులకు, పశువుల కు నీటికోసం కరెంటు రాక చేతిపంపులు పనిచేయక పోవటం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మండల ప్రజలు రైతులు వాపోయారు. గత సంవత్సరాలు గడిచిన చెడిపోయిన చేతి పంపులు,బోర్ల గురించి అధికారులు పట్టించు కోవటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు సంబంధిత అధికారులు గ్రామాల వైపు చూసిన దాకలాలు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నంతధికారులు చర్యలు తీసుకోని ప్రజల నీటి సమస్య లు పరిష్కరించాలని మండల ప్రజలు కోరుకుంటూ న్నారు.

## విద్యార్థులకుడ్రాయింగ్ పోటీలు




ప్రజా పాలన ప్రతినిధి కాశినాయన, : నవంబర్ నెల11న జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాశి నాయన మండలంలోని రెడ్డికొట్టాల ప్రాథమికోన్నతపాఠశాలలో బుధవారం విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు రవీంద్రబాబు ఆధ్వర్యం లో జరిగిన ఈ చిత్రలేఖనం పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. సేవ్ గర్ల్ చైల్డ్, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అంశాలపై విద్యార్థులు చిత్రాలు వేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్, హెచ్ఎం రవీంద్రబాబు మాట్లాడుతూ విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీసేందుకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించా మన్నారు. విజేతలకు జాతీయ విద్యా దినోత్సవం అయిన నవంబర్ 11వ తేదీన బహుమతులు అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాకా చంద్రశేఖర్,విజయలక్ష్మి సురేష్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొప్పర్రులో తెదేపా ప్రజావేదిక



నరసాపురం, నవంబర్ 8 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం నరసాపురం మండలం కొప్పర్రు గ్రామంలో ప్రజావేదిక ఏర్పాటు చేసి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం ఏవిధంగా చేయాలనే దానిపై క్లస్టర్లకు, యూనిట్ ఇన్చార్జిలకు, బూత్ కన్వీనర్లకు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ట్రైనింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, తెదేపా మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు, అందే రామకృష్ణ, నేదులమిల్లి సావిత్రి, క్లస్టర్ ఇంచార్జి సంధి నరసింహారావు, యూనిట్ ఇంచార్జ్ ముక్కుబాబురావు, బూత్ కన్వీనర్లు, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు గ్యారెంటీ



కడప జిల్లా పోరుమామిళ్ల. :ప్రజా పాలన ప్రతినిధి పోరుమామిళ్ల: భవిష్యత్తు గ్యారెంటీ ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బద్వేల్ నియోజకవర్గ పోరుమామిళ్లలో 18 నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కె విజయ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు అందరికీ చదువుకో గ్యారెంటీ ఒక ఏడాది 15 వేల రూపాయలు ఆడబిడ్డ నిధి నుండి 18న ప్రతి స్త్రీకి 1500ప్రతి నెల అందించినట్లుదీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ మహిళలకు ఉచిత ప్రయాణము నిరుద్యోగులకు ప్రతినెలా 3000 నిరుద్యోగ భృతి ప్రతి రైతుకు 20వేల ఆర్థిక సాయం ఇంటింటికి మంచినీరు ప్రతిఘటన పూర్ టూరిచ్ పేదలను సంపన్నులుగా చేసే కార్యక్రమం ఐదేళ్లలో కనీసం రెట్టింపదాయం పెంచే విధంగా ఇటువంటి వివక్షులు లేని నిబంధనం లేని తెలుగుదేశం పార్టీ నిజంగాను ప్రజలకి తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జ రోశన్న మాట్లాడుతూ చదువుకునే పిల్లలకి ఆడబిడ్డలకించే ప్రభుత్వం తెలుగుదేశం పార్టీని తెలుగుదేశం పార్టీ ప్రజా సంక్షేమం కోసం చేయవలసిన అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తోందని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మండల అధ్యక్షులు నగిరి భైరప్రసాద్ బొజ్జ చిన్న మాజీ ఎంపీటీసీ సగిలి రవి దాసరపల్లి పౌలు కమలాపురం ప్రభాకర్ రాజగోపాల్ కడప జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగలకుంట్ల దానం గోపన్న కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భూమి ఆక్రమించిన వారిని అరెస్టు చేసి... బాధితులకు న్యాయం చేయాలి

### జై భీమ్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి గోదా జాన్ పాల్




పల్నాడు జిల్లా. నరసరావుపేట . నవంబర్ 8 (ప్రజా పాలన ప్రతినిధి. ) :లిపోస్టల్ కాలనీలో స్థలం ఆక్రమించిన దొండేటి రమణారెడ్డి,ద్రోనాదుల చంద్రారెడ్డి,బ్రహ్మారెడ్డి తదితరులు పై చర్యలు తీసుకోవాలి. ఆర్డిఓ ఆఫీస్ వద్ద ధర్నా పసుపులేటి హరి సామ్రాజమ్మ భర్త పున్నారావు (కాపు) స్థలము ఏడున్నర సెంట్లు గాను సుమారు ఒక సెంటు స్థలాన్ని దొండేటి రమణారెడ్డి, ద్రోనాదుల చంద్రారెడ్డి,బ్రహ్మ రెడ్డి,తదితరులు ఆక్రమించి దౌర్జన్యానికి పాల్పడుతున్నారు, వారిపై ప్రభుత్వము వెంటనే చర్యలు తీసుకోవాలి. ఈ సందర్భంగా జై భీమ్ భారత్ పార్టీ పల్నాడు గుంటూరు జిల్లాల సమన్వయకర్త మరియు నరసరావుపేట అసెంబ్లీ ఇంచార్జీ డా గోదా జాన్ పాల్ మాట్లాడుతూ శ్రీ కృష్ణ చిత్రాలయ యజమాని కాకుమాను హనుమారెడ్డి, తదితరులు గతంలో ఏర్పాటు చేసి ఉన్నారని, రమణారెడ్డి,మరొకరు పక్క స్థలము హరి సామ్రాజ్యం కుటుంబం వాళ్లు లేని సందర్భంలో పిల్లర్లు తో దిమ్మె లు ఏర్పాటు చేయడం జరిగింది , స్థానిక అధికార పార్టీ నాయకులు ద్రోనాదుల చంద్రారెడ్డి,బ్రహ్మ రెడ్డి మరికొందరు నాయకులు మద్దతు తో 6 ఆరడుగుల స్థలాన్ని ఆక్రమించి (సుమారు సెంటు , 10 లక్షలు) భూమి గళ్ళ వాళ్ళని బెదిరిస్తున్నారు వెంచర్లు వేసిన వాళ్ళు 20 అడుగుల రోడ్డు మాత్రమే వేశామని చెబుతూ రిజిస్టర్ల లో 20 అడుగుల రోడ్డు ఉన్నప్పటికి కాదు 23 అడుగులు రోడ్డు అని ఎన్జీవో కాలనీ మొత్తం కొలవాలని బుకాయిస్తున్నారుస్థానిక సర్వేరుకు కబురు చేసిన అందుబాటులో లేకుండా సరైన సమాధానం చెప్పడం లేదు . తమ సామాజిక వర్గం అధికారంలో ఉన్నదని తాము ఏం చేసినా చెల్లుతుందని పక్కవారి స్థలాల ఆక్రమించుకున్నారు. వీరిపై భూ అక్రమణ నేరంపై సుమోటోగా కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలనీ పసుపులేటి హరి సామ్రాజ్యం కుటుంబం కు వారి భూములు వారికి అప్పగించాలని నరసరావుపేట ఆర్డీవో కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. భూమి ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని బాధితులకు రక్షణ కల్పించి భూమిని సర్వే చేసి వారి భూమిని వారికి అప్పగించాలని నాయకులు ఈ సందర్భంగా ఆర్డీవో గారిని కోరడం జరిగింది విచారించి తగిన చర్యలు తీసుకుంటామని %=ణూ% చెప్పటం జరిగింది ఈ కార్యక్రమంలో బాధితులు పసుపులేటి శంకరు,సుశీల జై భీమ్ రావ్ భారత పార్టీ నాయకులు గేరా పాటి మోహనరావు,భారత బచావో పల్నాడు జిల్లా అధ్యక్షులు వి కోట నాయక్ , పిడి ఎం నాయకులు జి రామకృష్ణ, వై వి, నల్లపాటి రామారావు, మాల మహానాడు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సేవా సామెలు,జి రామకృష్ణ కార్యదర్శి పల్నాడు జిల్లా కమిటీ తదితరులు పాల్గొన్నారు ...

## నరసరావుపేట నియోజకవర్గంలో నేటి నుండి వై ఎ పి నీడ్స్ జగన్ కార్యక్రమం ప్రారంభం




పల్నాడు జిల్లా .నరసరావుపేట. నవంబర్ 8 (ప్రజా పాలన ప్రతినిధి. )నరసరావుపేట నియోజకవర్గంలో నేటి నుండి "వై ఏపీ నీడ్స్ జగన్" కార్యక్రమం ప్రారంభం.నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రతి పట్టణ మరియు మండలంలో ప్రతి రోజూ ఒక సచివాలయంలో ఈ కార్యక్రమం..ప్రభుత్వం ద్వారా జరుగుతున్న మంచిని ప్రజలకు చెప్పాలి..గ్రామాలకు ఎంత నగదు బదిలీ చేశాం..ఎంత మందికి మేలు జరిగిందో వివరించాలి...గ్రామంలో వచ్చిన మార్పులు నాడు – నేడు రూపంలో తెలియజేయాలి.గ్రామ, వార్డు సచివాలయంలో లబ్ధిదారుల వివరాలును ప్రదర్శించాలి ఇటు రాష్ట్రంలో/ పట్టణంలో/ గ్రామంలో అభివృద్ధిని మెరుగుపరుస్తూనే అటు సంక్షేమం పై దృష్టి పెట్టిన ఘనత వైఎస్ జగన్ గారి ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రభుత్వం చేసిన మంచి పనులన్నీ ప్రజలకు తెలపాలని..సంక్షేమమే అభివృద్ధి అని తాము రుజువు చేశామన్నారు. లిచంద్రబాబు హయాంలో తలసరి ఆదాయంలో రాష్ట్రం 17వ స్థానంలోలి ఉంటే ఇప్పుడు 9వ స్థానంలో ఉన్నామని నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అన్ని రంగాల్లోనూ గత ప్రభుత్వం కంటే ఇప్పుడు అభివృద్ధి చెందామని ఆయన గణాంకాలతో సహా వివరించారు. రాష్ట్ర అభివృద్ధిని గణాంకాలే చెబుతున్నాయని అన్నారు. మ్యానిఫేస్టోను జగన్ పవిత్ర గ్రంథంగా భావించారన్నారు. లి2019లో జీఎస్‌డీపీలో ఏ.పీ 22వ స్థానంలో ఉంటే ఇప్పుడు 1వ స్థానానికి చేరుకున్నామని డా.గోపిరెడ్డి తెలిపారు సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే చేర్చిన ఘనత జగన్ గారికే దక్కుతుందన్నారు. పూర్తి పారదర్శక పాలనలో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా లక్షల కోట్ల రూపాయలను పేద ప్రజల ఖాతాల్లోకి చేరాయన్నారు. అందుకే లివై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్నిలి ప్రారంభిస్తున్నట్లు నరసరావుపేట నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులకు తదితరులు పాల్గొన్నారు.

## మల్లెల మహాలక్ష్మి ఓల్డ్ ఏజ్ ఉమెన్స్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ



పల్నాడు జిల్లా. నరసరావుపేట .నవంబర్ 8 (ప్రజా పాలన ప్రతినిధి. )మల్లెల మహాలక్ష్మి ఓల్డ్ ఏజ్ ఉమెన్స్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ మల్లెల అశోక్ ఆధ్వర్యంలో సొసైటీ స్థాపించి 14 సంవత్సరాలు అయిన సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం వడ్లమూడి వారి పాలెం గ్రామంలో పలు సామాజిక కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా నరసరావుపేట సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు గజ్జల బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వడ్లమూరి పాలెం గ్రామంలోని పలువురికి నూతన వస్త్రాలను బహుకరించారు. కొన్ని కార్యక్రమాలను ప్రజలకు తీసుకువెళ్తామని మల్లెల మహాలక్ష్మి ఓల్డ్ ఏజ్ ఉమెన్స్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ మల్లెల అశోక్ తెలిపారు ఈ కార్యక్రమానికి జడ్పిటిసి పిల్లి ఓబుల్ రెడ్డి ,, వైయస్ఆర్సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శివారెడ్డి , కుర్రి పున్నారెడ్డి , వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు గాబ్రియల్, తలారి నాని, స్థానిక పాస్టర్లు రొంపిచర్ల నర్సరావుపేట పాస్టర్స్ ఫెలోషిప్ పాస్టర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు

## పేదలకు వరం జగనన్న సురక్ష శిబిరం



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి :ఆరోగ్యవంతమైన కుటుంబానికి కాస్త ఆర్థిక వెసులుబాటు లభిస్తుందని, ప్రతి పౌరుని ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. బుధవారం పట్టణంలోని 15వ సచివాలయం పరిధిలో జరిగిన వైద్య శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద వర్గాలకు జగనన్న సురక్ష శిబిరం ఒక వరమన్నారు. గతంలో స్వచ్ఛంద సేవా సంస్థలు, కార్పొరేట్ వైద్యశాలలు, కొంతమంది వ్యక్తులు నిర్వహించే వైద్య శిబిరాలను ఇప్పుడు ప్రభుత్వమే నేరుగా నిర్వహిస్తూ.. ప్రతి పౌరునికి రోగ నిర్ధారణ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తూ ఆరోగ్య సంరక్షణకు కృషి చేస్తుందన్నారు. అవసరమైన వారికి సమగ్ర వైద్యశాలలకు రిఫర్ చేస్తూ మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. మహానేత వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత సమర్థవంతంగా జగన్మోహన్ రెడ్డి నిర్వహిస్తున్నారన్నారు. దీనికి

## రామవరంలో పూరిపాక దగ్ధం.. చంటిబాబు ఆర్థిక సహాయం



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :నిన్న అర్ధరాత్రి జగ్గంపేట మండలం రామవరం గ్రామము లో హరిజనపేటలో వంగలపూడి బుల్లమ్మ కు చెందిన పూరిపాక ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ వలన అగ్నికి ఆహుతయ్యింది,సర్వం బూడిద ఐయింది, ఈ విషయం తెలుకున్న శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు, అన్ని రకాలుగా అండగా ఉంటామని తెలియజేసి తక్షణ సహాయంగా 10000 నగదు, 50 కేజీల బియ్యం చంటిబాబు అందజేశారు. ప్రభుత్వ పరంగా ఉచిత గృహ నిర్మాణానికి లోన్ మంజూరు చేయిస్తానని, ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. శాసన సభ్యుల వెంట వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు, జె సి యస్ కాకినాడ జిల్లా కో ఆర్డినేటర్ ఒమ్మి రఘురామ్,గ్రామ సర్పంచ్ శ్రీవత్సవాయి సత్యనారాయణ రాజు, పలువురు గ్రామ వై సీపీ నాయకులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కును కాపాడుకుందాం: ఎం. రామకృష్ణ పి డి ఎస్ యు జాతీయ కన్వీనర్




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : విద్యార్థి యువజన సంఘాలు తలపెట్టిన విద్యాసంస్థల బంద్ విజయవాడ నగరంలో విజయవంతమైంది. ఈ సందర్భంగా సత్యనారాయణపురంలో ఉన్న కెటిపి హైస్కూల్లో విద్యార్థుల నుద్దేశించి ఎం.రామకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు కాపాడుకుందాం, అందుబాటులో ఉండే విద్య కై పోరాడుదాం అంటూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించే నేటికి వెయ్యి రోజులు కావస్తున్న నేపథ్యంలో ఈ రాష్ట్ర వ్యాప్త బంద్ ను విద్యార్థులు యాజమాన్యాలు, తల్లిదండ్రుల సహకారంతో విజయవంతమైందని సహకరించిన వారికి అభినందనలు తెలియజేశారు. తెలంగాణ విడివడిన తర్వాత ఆంధ్ర రాష్ట్రంలో విభజన సందర్భంగా ఇచ్చిన హామీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం మరొక వైపు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమైందని విమర్శించారు. కేంద్రం ప్రకటించిన విద్యాసంస్థలకు నిధులు కేటాయించడంలో నిర్లక్ష్య ధోరణి అవలంబించారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్ సంక్షోభంలోకి నెట్టబడుతున్నాయి యూనివర్సిటీలు ఇంజనీరింగ్ కాలేజీలు ఫ్యాకల్టీస్ , ప్రొఫెసర్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉందన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పిన జగన్మోహన్ రెడ్డి ప్రకటించకపోవడం నిరుద్యోగుల పాటికి గొడ్డలిపెట్టుగా మారిందని విమర్శించారు. విద్యార్థులు, యువత తమ హక్కుల కోసం రాజీలేని పోరాటం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైష్ణవ్, వసీం, సత్యనారాయణ, స్వామి పాల్గొన్నారు.




**విశాఖ ఉక్కు పరిరక్షణ, కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధనకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి యువజన చేపట్టిన విద్యాసంస్థల బంద్ సందర్భంగా బుధవారం ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో పోరుమామిళ్ల ,కలసపాడు, కాశినాయన, బి కోడూరు, విద్యాసంస్థల బంద్ నిర్వహించడం జరిగింది.**

# విజయ్ దేవరకొండ మరో పొలిటికల్ టచ్!



విజయ్ దేవరకొండ లైగర్ ఖుషి సినిమాలు రెండు కూడా బాక్సాఫీస్ వద్ద అనుకున్నంత స్థాయిలో సక్సెస్ కాలేకపోయాయి. ఖుషి పరవాలేదు అనిపించినప్పటికీ, లైగర్ మాత్రం కంటెంట్ పరంగాను అలాగే కమర్షియల్ గాను చాలా దారుణమైన రిజల్ట్ను అందించింది. దీంతో విజయ్ దేవరకొండ తదుపరి సినిమాల విషయంలో చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నాడు. ఇక నెక్స్ట్ ప్రాజెక్ట్ ఫ్యామిలీ స్టార్ 2024 సంక్రాంతికి రాబోతున్న విషయం తెలిసిందే. పరశురామ్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను దిల్ రాజు ఎస్విసి ప్రొడక్షన్లో నిర్మిస్తున్నారు. అలాగే గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో కూడా విజయ్ మరో కొత్త ప్రాజెక్టు స్టార్ట్ చేశాడు. అయితే ప్రస్తుతం మాత్రం అతని ఫోకస్ ఎక్కువగా ఫ్యామిలీ స్టార్ పైనే ఉంది. ఎందుకంటే ఈ సినిమాను సంక్రాంతికి విడుదల చేయాలని ఫిక్స్ అయ్యారు. విడుదలకు ఇంకా చాలా తక్కువ సమయం ఉండడంతో విజయ్ దేవరకొండ గ్యాప్ లేకుండా ఈ సినిమా కోసం వర్క్ చేస్తున్నాడు. ఇక దిల్ రాజు ప్రొడక్షన్లో విజయ్ దేవరకొండ మరో సినిమా చేసేందుకు కూడా ఒప్పుకున్నాడు. కొత్త దర్శకుడు రవి కిరణ్ చెప్పిన కథకు విజయ్ మొదటి సిట్టింగ్ లోనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఇక ఈ సినిమా ఎలా ఉండబోతుంది అనే విషయంలో కూడా ఒక టాక్ వైరల్ గా మారుతుంది. రస్టిక్ కమర్షియల్ ఫార్మాట్ లోనే ఉండబోతున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఇందులో పొలిటికల్ టచ్ కూడా ఉంటుందట. లోకల్ గానే నేషనల్ లెవెల్ పాలిటిక్స్ ను హీరో టచ్ చేస్తాడట. గతంలో విజయ్ దేవరకొండ నోట అనే పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ లో ఒక సినిమా చేశాడు.


## ఇంట్రెస్టింగ్ మూవ్ తీసుకున్న "హను మాన్" మేకర్స్!




వచ్చే ఏడాది టాలీవుడ్ సినిమా నుంచి సంక్రాంతి కానుకగా రాబోతున్న పలు భారీ చిత్రాల్లో అయితే అవైటెడ్ పాన్ వరల్డ్ చిత్రం "హను మాన్" కూడా ఒకటి. మరి యంగ్ హీరో తేజ సజ్జ హీరోగా అమృత అయ్యర్ హీరోయిన్ గా యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు ప్రశాంత్ వర్మ తెరకెక్కిస్తున్న మాసివ్ విజువల్ అండ్ యాక్షన్ డ్రామా కోసం పాన్ ఇండియా ఆడియెన్స్ తెలుగు మూవీ లవర్స్ కూడా ఎగ్జైటింగ్ గా ఎదురు చూస్తున్నారు. మెయిన్ గా టీజర్ సెన్సేషనల్ హిట్ కావడంతో సినిమాపై కూడా అంచనాలు నెలకొన్నాయి. ఇక మేకర్ రీసెంట్ గానే గ్రౌండ్ ప్రమోషన్స్ ని స్టార్ట్ చేయగా లేటెస్ట్ గా అయితే దర్శకుడు ప్రశాంత్ వర్మ ఇంట్రెస్టింగ్ అప్డేట్ ని అందించాడు. తాము గత మంగళవారం సినిమా ప్రమోషన్స్ ని స్టార్ట్ చేసాము ఇక నుంచి ప్రతీ మంగళవారం కూడా సినిమా రిలీజ్ అయ్యేవరకు ఒక ఎగ్జైటింగ్ అప్డేట్ అప్డేట్ ని అందిస్తామని తెలిపాడు. దీనితో హనుమంతునికి ప్రీతికరమైన మంగళవారం రోజున ఒకో ఇంట్రెస్టింగ్ అప్డేట్ తో మేకర్స్ మంచి మూవ్ తీసుకున్నారని చెప్పాలి.

## "సలార్" పై ఎగ్జైటింగ్ హైప్ ఇచ్చిన హన్సిక.!

ఇప్పుడు పాన్ ఇండియా సినిమా దగ్గర మోస్ట్ అవైటెడ్ గా ఉన్నటువంటి బిగ్గెస్ట్ రిలీజ్ చిత్రం "సలార్" కాగా ఈ చిత్రం కోసం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ అయితే ఎప్పటి నుంచో కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు. మరి ఈ సినిమా మరికొన్ని వారాల్లో థియేటర్స్ లో పడనుండగా ఈ గ్యాప్ లో అయితే సినిమాపై పలు ఆసక్తికర అంశాలు ఎప్పటికప్పుడు బయటకి వస్తున్నాయి. మరి అలా రీసెంట్ గా ప్రభాస్ కో స్టార్ యంగ్ హీరోయిన్ హన్సిక మోత్వానీ ఓ ఇంటర్వ్యూలో సలార్ విషయంలో చేసిన క్రేజీ కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. ఇప్పుడు రాబోతున్న సినిమాల్లో అయితే సలార్ ఎలా ఉంటుందో అని వెయిట్ చేస్తున్నాను అని ఈ సినిమా కోసం నాకు చాలా విషయాలు తెలుసు. ఆ సినిమాలో నటించిన శ్రేయ రెడ్డి నా ఫ్రెండ్ చాలా విషయాలు నాకు చెప్పింది. అవన్నీ చెప్పలేను కానీ సలార్ పార్ట్ 1 సూపర్ గా ఉంటుంది ఇక పార్ట్ 1 అయితే ఎక్స్ట్రార్డినరీ గా ఉంటుంది అని ఆమె తెలిపింది. దీనితో సలార్ సినిమా విషయంలో ఈమె కామెంట్స్ ఫ్యాన్స్ లో మరింత హైప్ ని తీసుకొచ్చాయి.







# గెలిచి తీర్తాననే యుద్ధ వీరుడి పంతం



విక్కీ కౌశల్ నటించిన 'సామ్ బహదూర్' ట్రైలర్ తాజాగా విడుదలైంది. మేఘనా గుల్జార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో విక్కీ కౌశల్, సన్యా మల్హోత్రా, ఫాతిమా సనా షేక్ ప్రధాన పాత్రలు పోషించారు. రోనీ స్క్రూవాలా నిర్మించారు. తాజాగా ట్రైలర్ విడుదలైంది. ట్రైలర్ ఆద్యంతం ఒక యుద్ధ వీరుడి పట్టుదల పంతం ఎలా ఉంటుందో ప్రతి ఫ్రేమ్ లో ఆవిష్కరించిన తీరు ఆకట్టుకుంది. ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే–చిత్ర బృందం సమక్షంలో ట్రైలర్ ని ఆవిష్కరించారు. ఫీల్డ్ మార్షల్ సామ్ మానేక్షా నిజ జీవిత కథ ఇది. ఇందులో టైటిల్ పాత్రలో విక్కీ కౌశల్ అద్భుతంగా నటించారు. ముఖ్యంగా సామ్ మానేక్ష బాడీ లాంగ్వేజ్ ని అతడు అన్వయించుకున్న తీరు ఆసక్తిని కలిగిస్తోంది. చూసే చూపు.. నడక.. నడత.. ఆహార్యం ప్రతిదీ సామ్ మానేక్షను పోలి ఉండాలని అతడు చేసిన ప్రయత్నం ఆకట్టుకుంది. మానేక్ష భార్య పాత్రలో ఫాతిమా సనా షేక్ నటించింది. ఇండియా పాక్ బార్డర్లో యుద్ధం.. నాటి రాజకీయాలను ఈ ట్రైలర్ లో స్పృషించారు. నాటి రాజకీయాల్లో ఇందిరమ్మ కోణం ఇందులో ఆశ్చర్యపరుస్తోంది. ట్రైలర్ లాంచ్ సందర్భంగా, ఫీల్డ్ మార్షల్ సామ్ మానేక్షా ఆన్ స్క్రీన్పై నటించడం తనకు ఎంత సవాల్ గా నిలిచిందో విక్కీ కౌశల్ వెల్లడించారు. విక్కీ మాట్లాడుతూ, "నన్ను ఈ సినిమాలో నటించే అవకాశం కల్పించినందుకు ఫిలింమేకర్ మేఘనా గుల్జార్కి కృతజ్ఞతలు. రాజీ చిత్రీకరిస్తున్నప్పుడు మేఘన మొదట నాతో స్క్రిప్ట్ను ప్రస్తావించినప్పుడు, నేను అతడి(సామ్ మానేక్ష) కోసం వెతికాను. నేను అతని గురించి చాలా విన్నాను కాబట్టి అతను ఎలా ఉన్నాడో పరిశోధించాను. సామ్ మానెక్షా ఎలా కనిపిస్తున్నాడో ఎప్పుడూ చూడలేదు. నేను అతడిని మొదటిసారి చూసినప్పుడు అతడు చాలా అందంగా ఉన్నాడు అనుకున్నాను. ఈ పాత్ర నాకు ఎప్పటికీ రాదని నేను అనుకున్నాను. కాబట్టి నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మేఘనకు కృతజ్ఞతలు... అని అన్నారు. ఈ చిత్రంలో భారతదేశపు యుద్ధ వీరుడు.. మొదటి ఫీల్డ్ మార్షల్ సామ్ మానెక్షా పాత్రను విక్కీ కౌశల్ పోషించారు. తన పాత్ర గురించి విక్కీ మాట్లాడుతూ.."ఇది నేను ఇప్పటివరకు పోషించిన కష్టతరమైన పాత్ర,.. మానేక్ష ఎలా మాట్లాడతాడు? ఎలా నడుచుకుంటాడు? అనే దాని గురించి మాత్రమే కాదు.. అలాంటి వ్యక్తి కారణంగా నేను చాలా శ్రమించాల్సి వచ్చింది. ఇది నిజంగా మేఘన అండ టీమ్ ఎఫర్ట్ .. భారీ రీసెర్చ్ వర్క్ జరిగింది.. అని తెలిపారు. సామ్ మానేక్షా గుణగణాల గురించి ప్రశ్నించగా.. అతడు ఇలా అన్నాడు. సామ్ మానేక్ష 40 ఏళ్ల కెరీర్లో అతిపెద్ద విజయం ఏమిటి? అని అడిగారు. అతడు తన జవాన్లలో ఎవరినీ శిక్షించలేదని విక్కీ చెప్పాడు. అన్ని అధికారాలు ఉన్నప్పటికీ అతడిలోని కరుణను నేను నిజంగా ఆరాధిస్తాను అని కూడా అన్నారు. రీసెర్చ్ వర్క్ గురించి విక్కీ మాట్లాడుతూ.."నేను మేఘన చాలా పరిశోధించాం. అతడు ఎలా నడుచుకుంటాడు? ఎలా మాట్లాడతాడు? ఆయన ప్రవర్తన గురించి చాలా పరిశోధన చేసాము. మేము ఆయన వీడియోలను చూశాము. అతని గురించి చాలా చదివాము. స్క్రిప్ట్ గురించి ఐదు లేదా ఆరు గంటలు చర్చించాము. కాబట్టి అలాంటి పాత్రను తెరపైకి తీసుకురావడానికి చాలా కష్టపడాల్సి వచ్చింది. ఆదివారాలే కాదు, సెలవు దినాలు లేవు. నిరంతరం ప్రిపరేషన్ సాగించాం. మేము అతని కుటుంబ సభ్యులను కలుసుకున్నాము. వారు నిజంగా చాలా సహాయం చేసారు. అతడి జీవితంలోని ప్రతి అంశాన్ని క్యాప్చర్ చేయడానికి నా ఫోన్లో ఆయనకు సంబంధించిన 200 ఫోటోలు దాచాను.. అని తెలిపారు. సామ్ మానేక్ష ఆత్మ – మనస్తత్వాన్ని సరిగ్గా తెలుసుకోవడానికి చాలా శ్రమించామని మేఘన గుల్జార్ అన్నారు. ఫాతిమా సనా షేక్ – సన్యా మల్హోత్రా మాట్లాడుతూ, దర్శకురాలు తమ పాత్రల స్కిన్లోకి రావడానికి సహాయం చేసారని, సామ్ భార్య అయిన సిల్లూ మానేక్షా పాత్రను పోషించడానికి తాను చాలా రకాలుగా ప్రయత్నించానని కూడా సన్యా తెలిపింది. ఆమె పాత్ర గురించి చదివి, చాలా పరిశోధన చేసారు... అని తెలిపారు.

# టచింగ్ టచింగ్ ఇది జపాన్ సౌండ్!




కార్తి హీరోగా రాజు మురుగన్ దర్శకత్వంలో తెరకెక్కిన జపాన్ సినిమా ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. డిఫరెంట్ కాన్సెప్ట్ తో పాన్ ఇండియా లెవల్ లో ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే మూవీ నుంచి వచ్చిన ట్రైలర్ ఆకట్టుకుంది. ఈ సినిమాలో సునీల్ కూడా పవర్ ఫుల్ రోల్ లో కనిపించబోతున్నారు. అనూ ఇమ్మాన్యుయేల్ హీరోయిన్ గా నటిస్తోంది. ఇదిలా ఉంటే తాజాగా ఈ మూవీ నుంచి ఇంటరెస్టింగ్ సాంగ్ ని రిలీజ్ చేశారు. జీవీ ప్రకాష్ కుమార్ ఈ సినిమాకి సంగీతం అందిస్తోన్న సంగతి తెలిసిందే. భాస్కరపట్ల రాసిన టచింగ్ టచింగ్ అంటూ సాగే ఈ సాంగ్ ని ఇంద్రావతి చౌహాన్ తో కలిపి కార్తి పాడటం విశేషం. హీరో, హీరోయిన్ మధ్య వచ్చే రొమాంటిక్ డ్యూయెట్ గా ఈ సాంగ్ ఉంది. ఊ అంటావా తర్వాత ఇంద్రావతి వాయిస్ చాలా సాంగ్స్ వచ్చాయి. అయితే మరోసారి ఆమె గొంతుని జనాల్లోకి బలంగా తీసుకొని వెళ్ళేలా ఈ సాంగ్ ఉండటం విశేషం. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్ పై ఎస్ ఆర్ ప్రభు ఈ చిత్రాన్ని నిర్మించారు. ఒకే ఒక జీవితం తర్వాత ఈ బ్యానర్ నుంచి రాబోతున్న మరో ఇంటరెస్టింగ్ ప్రాజెక్ట్ జపాన్ కావడం విశేషం. కరుడుగట్టిన దొంగగా ఈ చిత్రంలో కార్తి పాత్ర ఉండబోతోంది. ట్రైలర్ తో కార్తి తన క్యారెక్టర్ ఏ విధంగా ఉండబోతోంది అనేది క్లారిటీ ఇచ్చేశారు. కామెడీ యాక్షన్ జోనర్ లో ఈ కథని దర్శకుడు రాజు మురుగన్ చెబుతున్నారు. కార్తి కెరియర్ లో భారీ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమాపై తెలుగు నాట కూడా హై ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి. సర్దార్ తర్వాత అతని నుంచి రాబోతున్న సినిమా ఇదే కావడం, అది కూడా కార్తి స్టైల్ ఎంటర్టైన్మెంట్ కావాల్సినంత మూవీలో ఉండటంతో కచ్చితంగా మంచి ఓపెనింగ్స్ వస్తాయని ట్రేడ్ పండితులు భావిస్తున్నారు. డ్రీమ్ వారియర్ నుంచి చివరిగా వచ్చిన ఒకే ఒక జీవితం బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. దీంతో మరో సూపర్ హిట్ ని తమ ఖాతాలో వేసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా ప్రమోషన్స్ జరుగుతున్నాయి. అందులో భాగంగా రొమాంటిక్ డ్యూయెట్ ని రిలీజ్ చేశారు. ఈ సాంగ్ ఇప్పుడు యుట్యూబ్ లో ట్రెండింగ్ లో దూసుకుపోతోంది.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.